بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ  وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి: **9**
సంచిక : **13**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**28 మార్చి 2024 క్రీ, శ. 28 అమాన్ 1403 హి, శ.**
**17 రమజాన్ 1445 హి,ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰٓاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اسۡتَجِيۡبُوۡا لِلّٰهِ
وَلِلرَّسُوۡلِ اِذَا دَعَاكُمۡ لِمَا
يُحۡيِيۡكُمۡ (سورۃ الانفال:25)

**అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు.**
**( అల్అన్ఫాల్: 25)**

## అహ్మదియ్య వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِيۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

**అల్లాహ్‌కు భయపడుచు అతనిని చూచునట్లుగా వినయ విధేయతలతో ఐదు సమయముల ప్రార్థనలు సల్పుము. ఉపవాస వ్రతమును అల్లాహ్ కొరకే పాటించుము. విధిదానము (జకాత్) యోగ్యత గలవాడు విధిగా దానము చేయవలెను. హజ్ చేయుటకు అర్హుడైనవాడు, అవరోధములు లేకున్నచో తప్పక హజ్ చేయవలెను. పుణ్యకార్యము ఆచరించుము. దుర్మార్గమును విసిగి వేసారి విడిచిపెట్టుము.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

ప్రపంచము ఆపదలకు నిలయం. ఆపదల నిర్మూలనకు మీరు సత్యవాదులై అల్లాహ్‌తో సబంధము లేర్పరచుకొనుము. ఆకాశము నుండి ఆదేశము రానిదే ఎట్టి ఆపద భూమిపై పుట్టదు. ఆకాశము నుండి అనుగ్రహం దిగనిదే ఏ ఆపద దూరము కాదు. కనుక మీరు కొమ్మలను విడిచి వేరును పట్టుకొనుటలో తెలివిని ఉపయోగించుము. ఔషదము, ఉపాయములు నిషేదములు కావు. కాని వాటిని విశ్వసించుట నిషేదము. అల్లాహ్ కోరినదే జరుగును. అల్లాహ్‌ను నమ్ముకొను స్థానమే గొప్ప స్థానము. ఖుర్ఆన్‌ను వీపుల వెనుక పడవేయకుము, దీని యందే మీ జీవితము గలదు. ఖుర్ఆన్ ఆదరించు వారు ఆకాశమందు గౌరవించబడుదురు. ప్రతి హదీసు, ప్రతి సుభాషితము కంటే ఖుర్ఆన్‌కు ప్రాముఖ్యత నిచ్చువారు ఆకాశమునందు అగ్రగణ్యులు.సర్వ మానవులగు భూమియందు ఖుర్ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. సర్వ మానవుల మధ్యవ్యర్తి, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరొకరు లేరు. ఇట్టి వైభవోపేతమైన గొప్ప ప్రవక్తతో సత్యాభిమానము, సత్సంబంధము ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించుము. ఆకాశమునందు మీరు విముక్తి పొందిన వారితో పరగణించగోరినచో ఇతరులను అతని కంటే గొప్ప వారని భావించకుము. విముక్తి మరణాంతము లభించునది కాదు. వాస్తవ విముక్తి ఈ ప్రపంచమునందే తమ కాంతిని వెదజల్లును. విముక్తులేవరు?. అల్లాహ్ సత్యవంతుడు, ఉన్నాడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి ప్రాణులందరికి మధ్యవర్తిత్వము జరుపువవారని అతనికి సమాస్థానము గల మరో ప్రవక్త గాని, ఖుర్ఆన్ స్థానమునందుకొను మరొగ్రంథము గాని ఆకాశము క్రింద లేదని, సదా జీవించి ఉండాలని అల్లాహ్ ఎవరిని కోరలేదు, కాని ఈ గౌరవప్రదమైన సందేశహరుడు జీవించి ఉన్నాడని నమ్మినవాడు విముక్తుడు. అతడు సదా జీవించివుండుటకు అల్లాహ్ అతని ఆధ్యాత్మిక కార్యలను శాసనాలను పునరుత్థాదినము వరకు జారి చేసి ఉన్నాడు. ఫలితముగా ఇస్లామ్ భవన నిర్మాణపూర్తికై తప్పనిసరిగానున్న ఈ మసీహ్ మౌవూద్‌ను ప్రపంచమునకు పంపెను. మోసెస్ పరంపరకు నొసంగిన విధముగా ముహమ్మద్ పరంపరకు ఆధ్యాత్మిక రూపమందు ఒక మసీహ్‌ను పంపక పూర్వము ప్రపంచం అంతముకానిదై ఉండును. దీనినే ఈ సూక్తి సూచించును. **ఇహ్దినస్సిరాతల్ ముస్తకీమసిరాతల్లజీన అన్ అమ్త అలైహిం** పూర్వికులు పోగొట్టుకొనినది మోసెస్ పొందెను. మోసెస్ పరంపర పోగొట్టుకొనినది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పొందెను. ముహమ్మద్ పరంపర మోసెస్ పరంపర స్థానము నందుగలదు. కాని వైభమునందు వెయ్యురెట్టు అధికముగా నున్నది. మోసెస్ పోలికలుగల వాడు మోసెస్ కంటే అత్యున్నతుడు. మోసెస్ తరువాత పరునాల్గవ శతాబ్దిలో ఏసు పుట్టినప్పుడు యూదుల పరిస్థితి ఎట్లుండెనో ఇప్పుడు మసీహ్ మౌవూద్ పుట్టినప్పుడు ముస్లిముల పరిస్థితి ఆ విధముగానే ఉండును. సహృదయుడై నన్ను నమ్మినవాడు, మనస్పూర్తిగా నా అనుచరుడైనవాడు, తన సంకల్ప కోరికలను వీడి నా విధేమతతో వచ్చినవాడు ఈ ఆపద సమయమునందు నా మధ్యవర్తిత్వ మునకు అర్హుడు. ఓ నా అనుయాయులారా! నా అనుయాయులుగా తమను పరిగణించు ఓ జనులారా!అల్లాహ్‌కు భయపడి అతని మార్గమునందు నడిచి నప్పుడే మీరు నా అనుయాయులుగా పరిగణింపబడుదురు సుమా!. అల్లాహ్‌కు భయపడుచు అతనిని చూచునట్లుగా వినయ విధేయతలతో ఐదు సమయముల ప్రార్థనలు సల్పుము. ఉపవాస వ్రతమును అల్లాహ్ కొరకే పాటించుము. విధిదానము (జకాత్) యోగ్యత గలవాడు విధిగా దానము చేయవలెను. హజ్ చేయుటకు అర్హుడైనవాడు, అవరోధములు లేకున్నచో తప్పక హజ్ చేయవలెను. పుణ్యకార్యము ఆచరించుము. దుర్మార్గమును విసిగి వేసారి విడిచిపెట్టుము. అల్లాహ్‌కు భయపడక చేసిన ఏ కార్యము అల్లాహ్ వరకు చేరదని జ్ఞప్తియందుకొనుము. ప్రతి పుణ్యకార్యమునకు మూలము అల్లాహ్ భయమే. దీనిని దృష్టియందుంచుకొని చేయు ప్రతి పుణ్యకార్యము వ్యర్థము కాదు. పూర్వపు విశ్వాసము వలె మిమ్ముకూడ వివిధ దు:ఖములతో ఆపదలతో పరీక్షించుట తప్పనిసరి. కనుక జాగ్రతా! ఆకాశముతో మీ అవినాభావ సంబంధ మున్నంత వరకు భూమి మిమ్ము ఏమియును చేయలేదు. మీకు హని కల్గిన అది శత్రువులతో గాకా మీ చేతుల తప్పిదముల ఫలితమే. మీ గౌరవ మర్యాదలు భూమియందు మంటగలసినచో అల్లాహ్ ఆకాశమునందు మీకు తరగని అసాధారణ గౌరవ మర్యాదలొసంగును. కనుక మీరతనిని విస్మరించకుము. మీకు దు:ఖములు కలిగి, మీ కోరికలు అనేకములు నెరవేరక పోవచ్చును. అట్టి సమయములలో నిరాశపడి దు:ఖించకుము. మీరు అల్లాహ్ మార్గమునందు ఉన్నదీ లేనిదీ తెలుసుకొనుటకు అతడు మిమ్ము పరీక్షించవచ్చును. ఆకాశము నందు దేవదూతలు మిమ్ము ప్రశంసించ గోరినచో తన్నులుదిని సంతోషించుము. తిట్లుతిని కృతజ్ఞతలు తెలుపుము. అపజయాలకు గురైనప్పుడు సంబంధమును త్రెంచుకొనకుము. మీ వర్గము అల్లాహ్ అంతిమ వర్గము. కనుక మీరు ఉన్నత స్థాయి సత్కార్యములు చేయుము. మీలో నుండి వెనుకబడిన వాడు పనికి రాని వానిగా సంఘము నుండి బహిర్గుతుడగును. ఆశతో మరణించును. అల్లాహ్‌కు ఎట్టి నష్టము కల్గించలేడు. మీ అల్లాహ్ నిజముగా ఉన్నాడని నేను ఆనందముతో మీకు తెల్పుచున్నాను. సర్వ మానవులు అతని సృష్టి కాని అతనిని ఎన్నుకొనువాడినే అతడు ఎన్నుకొనును. అతని వద్దకు పోవువాని వద్దకు అతడు వచ్చును. అతనిని ఆదరించిన వానిని అతడు గౌరవించును. సత్కరించును. కనుక మీరు స్వీకరించబడుటకు మీ నాలుకలను, మీ కన్నులను, చెవులను పవిత్రముగా చేసికొని అతని వద్దకు నిర్మల హృదయులై పరుగెత్తుము.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**యుద్ధ స్థితిలో ఇరులోకాలముల నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన నడవడిక.**

**హుజూర్ (స) ఎవరితో కూడ వ్యక్తి గత శత్రుత్వం లేకుండెను. అనగా హుజూర్ (స) మనస్సులో వారి పట్ల ఎలాంటి విధ్వేషపు ఆలోచనలు లేకుండెను. ఇది కేవలం అల్లాహ్ తాలా ధర్మమును రూపుమాపుదామని ప్రయత్నించేవారితో, రూపు మాపుదామనే ఆలోచలను గల వారితో చేసిన యుద్ధం మాత్రమే.**

**హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ విధి విధానాలను రూపొందించారు. ఒప్పందాలను అనుసరించారు. వాటిపై ఉన్నతమైన ప్రామాణికం మేరకు ఆచరించారు. అంతేగాని నేటి ప్రపంచీకుల వలే అసంఖ్యాకమైన విధి విధానాలను రూపొందించి ఆచరించకుండా పారిపోయే వారిలా కాదు. నేటివన్నియు ద్వంధ విధానాలు.**

**హుజూర్ (స) జీవితం పవిత్ర ఖుర్ఆన్ బోధనల యొక్క విశ్లేషణ వంటిది. అందులో న్యాయం, ధర్మం, శాంతి సామరస్యతలకు చెందిన ప్రాథమిక అంశాలు గలవు.**

**హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శప్రాయ జీవితం ఆయా బోధనలకు అన్ని కోణాలలో ప్రాధాన్యతను సంతరించుకున్నవి, ఉన్నత ప్రామాణికాలను స్థిరపర్చునవి.**

**ఉహద్ యుద్ధంనకు గల కారణాలు, యుద్ధ పరిస్థితుల పరిశీలనల వివరణాత్మకమైన ప్రస్తావన.**

**ఈ యుద్ధం కూడ శత్రువులు తమలో రగులుతున్న విధ్వేషపు అగ్ని జ్వాలల వలనే ప్రారంభించారని, తప్పని పరిస్థితులలోనే ముసల్మానులు వారిని ఎదుర్కొనుటకు బయటికి వెళ్ళవలసి వచ్చిందని జరిగిన సంఘటనలే నిరూపిస్తున్నాయి.**

**పీడిత ఫలస్తీనీయుల కోసం మరల దుఆల విన్నపం.**

**ఫలస్తీనీయుల కోసం దుఆలు చేయండి. యుద్ధం నిలిపిన తరువాత మరల వారిపై లెక్కలేనంతగా బాంబులు కురిపించవచ్చును. అమాయక ప్రజలను హతమార్చ వచ్చును. ఎంతగా దౌర్జన్యం చేస్తారో ? అల్లాహ్‌కే తెలియును. వారి భవిష్యత్తు విషయంలో అగ్రదేశాల ఆలోచనలు చాలా భయంకరముగా ఉన్నాయి. అందుకోసమే వారి కోసం తప్పకుండా దుఆలు చేయండి. అల్లాహ్ కరుణించుగాకా!.**

**“సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 01 డిసంబర్ 2023 ( 01 ఫతహ్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిపోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం” ను (అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలపు యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుతున్నది. తద్వారా హుజూర్ (స) వ్యక్తిత్వం మరియు ఆదర్శప్రాయమైన విధానాలు ఆ సమయంలో ఏ విధముగా ఉండేవో మనకు తెలుస్తుంటాయి.

బదర్ యుద్ధం ప్రస్తావనలో హుజూర్ (స) ఖైదీలకు ఏ విధమైన వెసలుబాటును కల్పించారనే విషయాన్ని మనం చూశాము. ఖైదీలే స్వయముగా ఈ విషయాన్ని ఇలా ప్రస్తావించారు. ఖైదీలతో ఉత్తమముగా వ్యవహరించాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన సూచనల మేరకు అనుచరుల రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌లు తాము భుజించే ఆహారం కంటే ఉత్తమమైన ఆహారాన్ని మాకు వడించేవారు. అంతేగాకా ఖైదీలను విడించే సమయంలో కూడ చాలా చిన్న చిన్న నిబంధలనతో ఖైదీలను విడదల చేసేవారు. ఎవరికైతే చదవడం, వ్రాయడం వచ్చునో వారు ముసల్మానులకు చదవడం, వ్రాయడం నేర్పించుటనే వారి పరిహారంగా ప్రకటించారు.

హుజూర్ (స) కు ఎవరితో కూడ వ్యక్తిగతమైన శత్రుత్వం లేకపోవడమే ఇందుకు గల కారణం. అనగా ఖైదీల పట్ల హుజూర్ (స)కు ఎలాంటి వ్యక్తిగత విధ్వేశపు భావాలు లేకుండెను. కేవలం అల్లాహ్ ధర్మమును అంతం చేయాలని ప్రయత్నించిన వారికి వ్యతిరేకముగా మాత్రమే యుద్ధం ప్రకటించారు. అదేవిధముగా అల్లాహ్ ధర్మమును నామరూపాలు లేకుండా చేయాలని ఆలోచించేవారితోనే యుద్ధం చేశారు.

మరి కొందరు తప్పని పరిస్థితులలో శత్రువు పక్షంలో చేరి యుద్ధంలో పాల్గొనేవారు. ఇలాంటి వారి ఉదాహరణలు కూడ చాలా ఉన్నాయి. ముసల్మానులతో యుద్ధం చేయాలని వారు కోరుకునేవారు కాదు. కాని తప్పని పరిస్థితులు ఎదురయ్యేవి. అలాంటి వారికి హుజూర్ (స) చాలా మేరకు వెసలుబాటును కల్పించారు. ఫలితముగా వారిలో చాలా మంది ఇస్లాంను స్వీకరించారు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధపు నిబంధనలను, విధి విధానాలను కూడ నిర్ణయించారు. ఒప్పందాలకు కట్టుబడి ఉండేవారు. ఆయా ఒప్పందాలను ఉన్నత మైన ప్రామాణికాలతో పాటించేవారు. నేటి ప్రపంచీకుల వలే కాదు. నిబంధనలు మరియు విధివిధానాలను అసంఖ్యాకముగా రూపొందిస్తారు, కాని ఆచరించరు. ఇలాంటి వారందరు ద్వంధ వైఖరిని అనుసరిస్తారు. కాని హుజూర్ (స) జీవితం ఖుర్ ఆన్ కరీం ఆదేశాలకు విశ్లేషణాత్మకమైన ఆచరణ. ఈ ఆచరణ ద్వారనే న్యాయం, ధర్మం, శాంతి, భద్రతల స్థాపనకు ప్రాథమిక విధానాలను పేర్కొనడం జరిగింది.

ఒకచోట అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు:

**యా అయ్యుహల్లజీన ఆమనూ కూనూ ఖవ్వామీన లిల్లాహి షుహదాఅ బిల్ ఖిస్తి వలా యజ్రిమన్నకుం షన ఆను ఖైమిన్ అలా అల్లా తఅదిలూ ఇఇదిలూ హువ అఖ్రబు లిత్తఖ్వా వత్తఖుల్లాహ ఇన్నల్లాహ ఖబీరుమ్ బిమా తఅమలూన్ (మాయిదా:9)**

ఓ విశ్వాసులారా! అల్లాహు ఆశయము కొరకు దృఢముగా నిలువుడు. న్యాయము కొరకు సాక్షులై యుండుడు. ఒక జాతి పట్ల మీకుయున్న శత్రుత్వము దానికి మీరు అన్యాయము చేయకుందురు గాకా!. న్యాయముడు చేయుడు. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్‌కు భయపడుడు. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్‌కు బాగా తెలియును.

కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శజీవితం ఈ బోధనల వెలుగులో అన్ని అంశాలపై ప్రాధాన్యతను కల్గిన మరియు ఉన్నతమైన ప్రామాణికాన్ని స్థిరపర్చునదై ఉండేది.

యుద్ధాలలో హుజూర్ (స) విధానం మరియు నడవడిక ఎలా ఉండేవి అనే విషయాన్ని నేను ముందుగానే తెల్పినాను. ఈ అంశంనకై బదర్ యుద్ధంలోనే కాకుండా మిగిలిన యుద్ధాలలో జరిగిన అంశాలను కూడ ప్రస్తావించెదను. వీటిలో సిరియాత్‌లు కూడ గలవు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా పాల్గొనని యుద్ధాలు. ఇందుకోసం హుజూర్ (స) తమ జీవితంలోనే అన్యులను సైన్యాధిపతులుగా నియమించి సాగనంపేవారు. మొత్తానికి ఇవి కూడ చాలా పెద్ద చరిత్రతో కూడినవి. వీటికై కొన్ని జుమా ప్రసంగాలు ప్రత్యేకించవలసి ఉండవచ్చును.

ఈ రోజు ఉహద్ యుద్ధంను గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది.

జరిగిన సంఘటనల దృష్ట్యా చూసినచో ఈ యుద్ధాన్ని కూడ శత్రువులు తమలో రగులుచున్న విద్వేషం వలనే ప్రారంభించారని, తప్పని పరిస్థితులలో ముసల్మానులు యుద్ధంలో పాల్గొనవలసి వచ్చిందని తెలుస్తుంది. ఈ యుద్ధంను గూర్చి వివరాలను ఈ విధముగా పొందుపర్చబడ్డాయి. బదర్ యుద్ధం జరిగిన ఒక సంవత్సరం తరువాత హిజ్రి 3వ సంవత్సరం, షవ్వాల్ మాసంలో శనివారం రోజున ఈ యుద్ధం జరిగింది. చరిత్రకారులు, రచయితలు అందరు ఈ ఉహద్ యుద్ధం హిజ్రి 3వ సంవత్సరంలో జరిగిందని ఏకాభిప్రాయంతో పేర్కొన్నారు. ఒకే ఒకరు మాత్రం ఈ యుద్ధం హిజ్రి 4వ సంవత్సరంలో జరిగి ఉండవచ్చునని సంకోచముగానే పేర్కొన్నారు. అదే విధముగా షవ్వాల్ మాసంలో ఏ తేదిన యుద్ధం జరిగింది అనే విషయంలో భిన్నాభిప్రాయాలను వెల్లడించారు. అధికులు షవ్వాల్ మాసపు 7వ తేదిని పేర్కొనగా, కొందరు మాత్రం 15వ తేది అని పేర్కొన్నారు. వీరిలో ఇబ్నే ఇస్‌హాఖ్, ఇబ్నే హిషామ్, ఇబ్నే హజమ్, ఇబ్నే ఖయ్యూత్ మరియు తిబ్రీ లు షవ్వాల్ 15వ తేది అని పేర్కొన్నారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి జుమా రోజున అసర్ నమాజ్ తరువాత బయలుదేరినారు. శనివారం సూర్యోదయంనకు ముందే ఉహద్ ప్రాంతానికి చేరుకున్నారు. ఉహద్ అనేది మదీనాలో ఉన్నటు వంటి పర్వతాలలో ఒక పర్వతము పేరు. ఈ పర్వత ప్రాంతం మదీనా నుండి సుమారు 3 మైళ్ళ దూరంలో ఉన్నది.

**(దాయిరే మాఅరుఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, సంపుటి 6, పేజి 456, ప్రచురణ బజమే ఇఖ్బాల్ లాహోర్ 2022) (సీరతుల్ హల్బియా అనువాదం సంపుటి 2, చివరి మధ్య భాగం, పేజి 132 ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి)**

ఈ ఉహద్ పర్వతము ప్రస్తుతం మస్జిదే నబ్వీ నుండి సుమారు 4 కిలోమీటర్ల దూరంలో ఉత్తర దిశలో ఉన్నది. ప్రస్తుత కాలంలో మదీనా మునవ్వర ప్రజలు ఈ పర్వతపు అంచువరకు తమ నివాసాలను నిర్మించుకున్నారని, కొందరు పర్వతం చుట్టూ నిర్మించుకున్నారని చెబుతుంటారు. ఈ ఉహద్ పర్వతపు పవిత్ర స్థలంలో భాగమే. ఈ ఉహద్ పర్వతం తూర్పు నుండి పడమర వైపునకు పొడువుగా వ్యాపించి ఉన్నది. దీని పొడవు 6 కిలోమీటర్లు ఉంటుంది. ఈ పర్వతం ఎరుపు రంగులో ఉ ంటుంది. **(అట్లస్ సీరతున్నబి (స) పేజి 245, ప్రచురణ దారుస్సలామ్ రియాజ్) (సేకరణ ఉర్దూ దాయిరే మాఅరుఫ్ సంపుటి 2, పేజి 31, పంజాబ్ యూనివర్సిటీ లాహోర్)**

సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఉహద్ యుద్ధపు తేదిని హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు హిజ్రి 3వ సంవత్సరం, షవ్వాల్ 15వ తేది అనగా 31 మార్చి 624 క్రీ॥ శే॥ శనివారం రోజున అని పేర్కొన్నారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు, పేజి 487)**

ఇందుకు చెందిన మిక్కిలి వివరాలు ఈ విధముగా ఉన్నాయి. ఈ యుద్ధానికి గల కారణమేమనగా, బదర్ యుద్ధంలో ఖురైష్‌లకు అవమానకరమైన ఓటమి లభించినప్పుడు ఖురైష్‌లకు చెందిన ప్రముఖ నాయకులు ఉదా॥ అబ్దుల్లా బిన్ అబీ రబిఅ, ఇక్రమా బిన్ అబూజహల్, సఫ్వాన్ బిన్ ఉమయ్య, అస్వద్ బిన్ ముత్తలిబ్, జుబైర్ బిన్ ముత్అమ్, హారిస్ బిన్ హిషామ్, హువైతబ్ బిన్ అబ్దుల్ హుజ్జాలతో పాటు ఖురైష్‌లకు చెందిన ఇతర నాయకులు కూడ అబూ సుఫ్యాన్ వద్దకు వచ్చారు. వీరి వ్యాపార లాభార్జిత ధన బృంధమును అడ్డుకునే ప్రయత్నంలోనే బదర్ యుద్ధం జరిగింది. వారు ఆ వ్యాపాన లాభార్జితమును తీసుకవచ్చి మక్కాలోని దారున్నద్వాలో సాంప్రదాయబద్ధముగా భద్రపర్చడం జరిగింది. ఇంకా ఆ ఖజాన నుండి ఎవరి ధనమును వారికి అందజేయలేదు. ఎందుకనగా అబూ సుఫ్యాన్ ఆ ధనమును తీసుకొని మక్కాకు చేరుకున్నాడు. అప్పటికే మక్కావారు బదర్ యుద్ధం కోసం వెళ్ళిపోయారు. అందుకే బదర్ యుద్ధం ముగిసిన కొన్ని రోజుల తరువాత వీరందరు వచ్చి అబూసుఫ్యాన్‌తో ఇలా అన్నారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మన అసంఖ్యాక ప్రజలను మట్టుబెట్టారు. కావున ఈ మూల ధనముతోనే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మరల యుద్ధానికి కావలసిన ఏర్పాట్లు చేయండి. బహుశా మనం మన మృతులకు ప్రతీకారం తీర్చుకునే అవకాశం లభించవచ్చును అని అన్నారు. అంతేగాకా మరల ఇలా అన్నారు.

ఈ వ్యాపార లాభార్జిత ధనముతో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పోరాడుటకు ఒక సైన్యాన్ని ఏర్పాటు చేయు విషయంపై మేమందరం ఆనందిస్తున్నాము

ఇది విన్న అబూసుఫ్యాన్ అయితే మీ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నాను మరియు బనూ అబ్దుల్ మున్నాఫ్‌లు కూడ నాకు తోడుగా ఉన్నారు అని అన్నాడు. ఆ తరువాత ఖురైష్‌లు తమ వ్యాపార లాభామును సుమారు 50 వేల దీనారులు ఉండునది వేరు చేసి ,వారి తమ మూల ధనమును వారికి అప్పగించాడు. మరొక కథనములో వేరు చేయబడిన లాభము 25వేల దీనారులు అని గలదు. **(సీరతుల్ హల్బియా అనువాదం సంపుటి 2, చివరి భాగం, పేజి 133–134, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి) (సీరత్ ఇన్సైక్లోపీడియా సంపుటి 6, పేజి 145, ప్రచురణ దారుస్సలాము రియాజ్)**

మొత్తానికి వచ్చిన లాభము మొత్తాన్ని ఈ యుద్ధం కోసం ఇచ్చారు. ఈ విషయాన్ని గూర్చి అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరించాడు.

**ఇన్నల్లజీన కఫరూ యున్ఫిఖూన అమ్‌వాలహుం లి యసుద్దూ అన్ సబీలిల్లాహి ఫసయున్ఫిఖూనహా సుమ్మ తకూను అలైహిం హసరతన్ సుమ్మ యుఘ్‌లబూన వల్లజీన కఫరూ ఇలా జహన్నమ యుహషరూన్** (అన్‌ఫాల్:37)

అల్లాహ్ మార్గమునుండి అడ్డుకొనుటకు నిశ్చయముగా నిరాకరించువారు తమ ధనమును ఖర్చు చేయుదురు. వారు దానిని ( ఆ విధముగనే) ఖర్చు చేయుచుందురు. తరువాత అది (ధనము) ఆశగా మిగులును. తరువాత వారు ఓటమికి గురి చేయబడుదురు. అవిశ్వాసము నవలంభించు వారు నరకము వైపు ఏకము చేసి గొని పోబడుదురు.

**(సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పేజి 182, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్)**

ఈ ప్రధాన కారణమే గాకుండా మరికొన్ని కారణాలు కూడ ఉన్నాయి.ఆ కారణాలు కూడ ఈ యుద్ధానికి కారకాలుగా నిలిచాయి.

గత జుమా ప్రసంగంలో తెల్పినట్లుగా బదర్ యుద్ధం తరువాత మక్కా వారికి సిరియా వెళ్ళడం చాలా కష్టతరముగా మారింది. ఎందుకనగా మక్కా మరియు సిరియాకు చెందిన వ్యాపార మార్గం మదీనాకు సమీపంలో ఉన్నటు వంటి గ్రామాల నుండి వెళ్ళుతుంది. ఆ మార్గంను ముసల్మానులు మూసివేశారు. మక్కావారు గతంలో ముసల్మానులపై చేసిన దౌర్జన్యం మరియు హింసవలన వారు బృంధాల రూపంలో ఆయా మార్గం ద్వార వెళ్ళడం సురక్షితముగా భావించడం లేదు. ఈ కారణంగా మక్కాకు చెందిన ఖురైష్‌ల వ్యాపారజీవనం కనుమరుగు అవుతున్నట్లుగా వారికి కనిపించసాగింది. వ్యాపార మార్గంను మూసివేయడం, యుద్ధాలు, పోరాటాలలో ఓటమి, బదర్ యుద్ధంలో ఖురైష్‌ల నాయకుల మరణం, మక్కాకు చెందిన 70 మంది ఖైదీలుగా బంధించబడడం వంటి అంశాలు ఖురైష్‌ల గౌరవ మర్యాధలకు ఒక మచ్చలాగ మారిపోయాయి. కావున ఆ మచ్చను కడుక్కొవడం కోసం, తమ వ్యాపార జీవనాన్ని మెరుగు పర్చుకోవడం కోసం వారు ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్నారు. తద్వారా మక్కాకు చెందిన గౌరవ మర్యాదలు మరియు రాజకీయ, ధార్మిక వైభవాలను సాధించుకోవచ్చని భావించారు.

**(దాయిరే సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 6, పేజి 434, ప్రచురణ బజమే ఇఖ్బాల్ లాహోర్ 2022)**

మరోవైపు బదర్ యుద్ధం తరువాత మక్కాకు చెందిన ఖురైష్‌లకు మరో రెండు అవమాన కరమైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. వాటి వలన అబూసుఫ్యాన్ తో పాటు మక్కా వారికి కోపతాపాలు తీరస్థాయికి చేరాయి. ఆ కారణంగా వారు ముసల్మానుల నుండి ప్రతీకారం తీర్చుకోవాలని ఒక ప్రత్యేకమైన యుద్ధ సైన్యాన్ని ఏర్పాటు చేయాలని గట్టి ప్రతిజ్ఞ చేశారు.

ఈ క్రమంలోనే ఒక రచయిత ఉహద్ యుద్ధానికి గల ఒక కారణాన్ని ఇలా పేర్కొన్నాడు. ఖురైష్‌లకు కొన్ని యుద్ధాలలో అపజయం లభించింది. వాటి వలన వారిలో బాధ, దు:ఖము, ప్రతీకారం తీర్చుకోవాలనే ఆవేదన చాలా ఎక్కువగా పెరిగిపోయాయి. ఈ క్రమంలోనే మరల అతడు ఇలా వ్రాసాడు. బదర్ యుద్ధంలో పాల్గొనకుండానే అబూసుఫ్యాన్ తమ వ్యాపార బృంధాన్ని చాలా సురక్షితమైన మార్గంల ద్వారా మక్కాకు తీసుకవచ్చాడు. అయినా కూడ అతనిని మక్కావారు ప్రతిరోజు దూషిస్తూనే ఉన్నారు. కావున అతడు ముసల్మానుల నుండి ప్రతీకారం తీర్చుకోవాలని ప్రతిజ్ఞ చేశాడు. మదీనా వెళ్ళి ముసల్మానులతో విరోచితముగా పోరాడుటకు ఖురైష్‌లను కూడ సిద్ధం చేశాడు. అబూ సుఫ్యాన్ తన ప్రతిజ్ఞను నెరవేర్చడం కోసం 200ల మందితో కూడిన ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఆపై మదీనాకు కూడ చేరుకున్నాడు. ఎదురెదురుగా పోరాడుటకు సహసించలేక పోయాడు. అందుకే మదీనాకు సమీపంలో ఉన్నటు వంటి ముసల్మానుల ఖర్జూర తోటలను, ఇతర పంటలను నాశనం చేసి, కాల్చివేసి మరో ఇద్దరు వ్యక్తులను హత్య చేసి మదీనా నుండి పారిపోయి వచ్చాడు.

ఈ యుద్ధాన్ని సవీఖ్ యుద్ధం అని పిలుస్తారు. ఈ యుద్ధంను గూర్చి కూడ గత జుమా ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది. మక్కా వారు ఇకపై తనను బదర్ మైదానంలో నీవు నీ తెగవారిని ఒంటరిగా విడిచి వచ్చావు అని దూషించకూడదనే ఉద్దేశంతోనే అబూ సుఫ్యాన్ ఇలా చేశాడు. కాని ఈ అర్థం పర్థం లేని పని వలన ప్రజలు అబూసుఫ్యాన్ యొక్క ఈ చిల్లర చేష్టలును చూసి ఇంకా హేళనకరమైన పద్యాలను పాడడం మెదలుపెట్టారు. కావున అబూసుఫ్యాన్ తన కోపాన్ని తీర్చుకోవడం కోసం ముసల్మానులతో ఒక భీకర యుద్ధం చేయడం కోసం అన్ని రకాల ఏర్పాట్లను మొదలుపెట్టాడు. గత జుమా ప్రసంగంలో ఖర్దాలోని హజీమత్‌ను గూర్చి ప్రస్తావించడం జరిగింది. అబూసుఫ్యాన్ మదీనాకు వ్యతిరేకముగా చేసిన దాడి విఫలం చెందడంతో ఖురైష్‌లు తమ అతి పెద్ద వ్యాపార బృంధాన్ని మార్గం మార్చి ఇరాక్ ప్రాంతంలోని షాహిరా నుండి సిరియాకు పంపాడు. ఆ వ్యాపార బృంధంలో బంగారు ఆభరణాలతోపాటు, వెండి పాత్రలు, ఇతర వ్యాపార సామాగ్రి కూడ ఉన్నది. వాటి మూల్యం మొత్తం సుమారుగా లక్ష దిర్హమ్ములై ఉ ండవచ్చును. ఈ వ్యాపార బృంధం ఖుర్దా అనే చెలిమ వద్ద బస చేయగా, హజ్రత్ జైద్ బిన్ హారిస రజి మదీనా సరిహద్దు ప్రాంతంలోనే ఆ ఖురైష్‌ల వ్యాపార బృందాన్ని అడ్డగించారు. ఆ సంపదను, సామాగ్రిని ఖురైష్‌ల నుండి స్వాధీనం చేసుకోని మదీనాకు తిరిగి వచ్చారు. బదర్ యుద్ధంలో ఘోర పరాజయానికి గురైన తరువాత ఈ ఖుర్దా ఘటన కూడ వారికి చాలా పెద్ద నష్టాన్ని బాధను మిగిల్చింది. అనగా ఆ సమయంలో వారు మదీనా సరిహద్దులలోనే ఉన్నారు. ఫలితముగా వారి ప్రతీకార జ్వాలలు రెట్టింపు అయినాయి. ఉహద్ యుద్ధానికి ఇది కూడ ఒక ముఖ్య కారణమనే చెప్పుకోవచ్చును.

**(ఘజ్వాత్ వ సరాయ రచయిత అల్లామా ముహమ్మద్ అజహర్ ఫరీద్ పేజి 156-157, ప్రచురణ ఫరీద్ ప్రింటింగ్ ప్రెస్ సాహివాల్)**

మొత్తానికి అనేక కారణాలున్నాయి. వాటి వలనే అవిశ్వాసులు యుద్ధానికి సన్నహాలు చేసుకోసాగారు. ఇందుకోసం ఖురైష్‌లు తమ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగలవారిని కూడ ఈ యుద్ధంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఇందుకు చెందిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భీకర యుద్ధానికి కావలసిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేసుకున్న తరువాత , వారు తదుపరి కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఖురైష్‌లు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకున్నప్పటికి ముందు జాగ్రతకోసం తమ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి వివిధ తెగల వారిని కూడ వివిధ కారణాలను చూపిస్తూ యుద్ధానికి సిద్ధం చేశారు. కొన్ని తెగల వద్దకు వ్యక్తిగతంగా మరికొన్ని తెగల వద్దకు బృందాల పరంగా వెళ్ళారు. కొన్ని తెగలకు ఆశ చూపించి, మరికొన్ని తెగలకు మతపరమైన భావనలను రెచ్చగొట్టి, ప్రాంతీయ ఆధిపత్యం మరియు సహాయ సహకారముల ఆశ చూపించి తమతో కలుపుకున్నారు. ఈ లక్ష్యము కొరకు అమర్ బిన్ ఆస్, హుబైరహ్ బిన్ అబీ వహాబ్, అబ్దుల్లాహ్ బిన్ జిబహ్‌ర, ముసాఫిహ్ బిన్ అబ్దే మనా ఫావరా, అబూ ఉ జ్జా అజుమై వంటి వారు పంపబడ్డారు. ఈ అబూ ఉజ్జా అజుమై బదర్ యుద్ధంలో పట్టుబడగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని విడిచిపెట్టారు. ఆ సమయంలో అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ విధముగా అభ్యర్థించాడు. ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ! నాకు 5గురు కుమార్తేలున్నారు. నేను తప్ప వారికి మరెవరు కూడ ఆధారం లేరు. నన్ను క్షమించండి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని క్షమించడమే కాకుండా ఎలాంటి పరిహారం తీసుకోకుండానే విడిచి పెట్టారు. ఇది హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన విధానం. అంతేగాకా ఆ సమయంలో అతడు నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా ఇకపై ఎన్నడు పోరాడను మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా మరెవరికి కూడ సహాయం చేయను అని వాగ్దానం కూడ చేశాడు. కాని ఉహద్ యుద్ధ సమయంలో సఫ్వాన్ బిన్ ఉమయ్యా చూపించిన బహుమానాలు మరియు అనుగ్రహాలకు ఆశపడి అతడు వాగ్దాన భంగానికి పాలుపడ్డాడు. అంతేగాకా తన పద్యాలతో అరబ్ ప్రజలలో ప్రతీకారపు జ్వాలలను రేకెత్తించాడు. ఈ కవులు వెళ్ళి ప్రజలను రెచ్చగొట్టేవారు. గతాన్ని గుర్తు చేస్తూ వారిని ఉద్రేక పరిచేవారు. పరస్పర సహాయానికి ముందుకు రావాలని ఆహ్వానించేవారు. ఫలితముగా కినన‌హ్, తహామహ్ తెగలకు చెందిన అసంఖ్యాకమైన ప్రజలు వారికి మద్దతుగా నిలిచారు. అంతేగాకా మదీనా నగరంపై దాడి చేసి రక్తపాతంను సృష్టించుటకు సిద్ధమని గట్టి నమ్మకాన్ని కల్గించడమే కాకుండా యుద్ధంలో కూడ పాల్గొన్నారు.

**(కితాబుల్ మఘాజి, సంపుటి 1, పుట 110-111, బదర్ ఖితాల్, ఆలముల్ కుతుబ్ బెహిరూత్ 1984)(దాయిరే మాఆరుఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 6, పేజి 436, ప్రచురణ బజమే ఇఖ్బాల్ లాహోర్ 2022)**

ఈ యుద్ధం కోసం అవిశ్వాసులు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకొనుచుండగా హజ్రత్ అబ్బాస్ రజియల్లాహు తాలా అన్‌హు ద్వారా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందినది. ఆ వివరణ ఇలా గలదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖురైష్‌లు యుద్ధం కోసం చేసుకుంటున్న ఏర్పాట్లను గూర్చి, వారిలో ఉన్నటువంటి ఉద్రేకం మరియు ప్రతీకారపు జ్వాలలను గూర్చి మక్కాలో ఉన్నటు వంటి హుజూర్ (స) పిన్నాన్న హజ్రత్ అబ్బాస్ రజి సమాచారంను పంపించారు. హజ్రత్ అబ్బాస్ రజి ఈ సమాచారమును ఒక లేఖ ద్వారా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించారు. ఆ లేఖను వారు బనూ ఫిఫ్ఫార్ తెగకు చెందిన ఒక వ్యక్తి ద్వారా పంపించారు. హజ్రత్ అబూబకర్ రజి ఆ లేఖను తీసుకవెళ్ళడం కోసం ఆ వ్యక్తికి వేతనంను చెల్లించారు. అంతేగాకా మూడు రోజులు రాత్రింభవళ్ళు ప్రయాణించి మదీనా చేరుకొని ఈ లేఖను హుజూర్ (స)కు అందించాలని ఒక షరతును కూడ విధించారు. కావున ఆ వ్యక్తి మూడు రోజులు రాత్రింభవళ్ళు ప్రయాణించి మూడవ రోజు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో ఖుబాలో ఉన్నారు. ఆ వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లేఖను అందించగా, హుజూర్ (స) ఆ లేఖను తెరిచి ఉబై బిన్ కఆబ్‌ను చదివి వినిపించమని ఆదేశించారు. ఉబైబిన్ కాఆబ్ రజి ఆ లేఖను చదివి వినిపించారు. హుజూర్ (స) ఆ విషయాన్ని మరియు ఆ లేఖను గోప్యముగానే ఉంచమని ఉబైతో అన్నారు.

**(సీరతుల్ హల్బియా, సంపుటి 2, పేజి 296, దారుల్ కుతుబుల్ ఇల్మియత్)**

మరొక చోట ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా సఅద్ బిన్ రబీ ఇంటికి వెళ్ళారు. వారికి హజ్రత్ అబ్బాస్ రజి గారు పంపిన లేఖను గూర్చి తెలిపారు. ఆపై మంచి సమాచారమే అని నేను విశ్వసించుతున్నాను. కావున దీనిని నీవు కూడ గోప్యముగా ఉండనీవుము అని సూచించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్ ఇంటికి చేరుకున్న సమయంలో సఅద్ భార్య సఅద్ వద్దకు వచ్చి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి చెప్పారు? అని అడిగింది. ఆమే ఇంట్లోనే ఉండి వారి సంభాషణలను విన్నది. అందుకు సఅద్ ఆ విషయాలతో నీకు ఏమి సంబంధం ఉన్నది? అని అడిగాడు. అప్పుడు ఆమే నేను మీ మాటలన్నింటిని విన్నాను. ఆమే వారి సంభాషణలను గూర్చి చెప్పినప్పుడు సఅద్ ఇన్నా లిల్లాహి అని పలికారు. మరల ఇలా అన్నారు. నీవు మా మాటాలను వింటున్నావు? అని నేను అనుకోలేదు. ఆపై అతడు తన భార్యను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవెళ్ళారు. ఆమే వ్యవహారంను గూర్చి హుజూర్ (స)కు తెలిపారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! ప్రజలకు ఈ విషయం ఎక్కడ తెలుస్తుందో అని, నేనే ఈ రహస్య విషయాన్ని బయట పెట్టానని మీరు భావిస్తారని నాకు భయం వేసింది. నిజానికి మీరు నాతో ఆ విషయాన్ని దాచి పెట్టమని అన్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ' సరే మంచిది, వదిలి పెట్టుము " అని అన్నారు.

**(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 182-183, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ లిబ్నాన్ 1993)**

అప్పుడు ఆ మహిళను కూడ హెచ్చరించడం జరిగింది. ఒకవైపు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గోప్యముగా కార్యాచరణను కొనసాగిస్తున్నారు. మరోవైపు మదీనాకు చెందిన యూదులు మరియు దాంబికులు ముహమ్మద్ సల్లల్లాహు

అలైహి వసల్లంకు చెడువార్త వచ్చిందని ప్రచారం చేయసాగారు. ఈ విధముగా ఆయా దాంభికులకు మరియు శత్రువులకు హేళన చేసే, దుర్బుద్ధిని ప్రదర్శించే మరొక సందర్భము లభించింది. వారు ఆ వార్తకు అసత్యాలను కలిపి మదీనా మొత్తం ప్రచారం చేశారు. ఇస్లాంను స్వీకరించిన వారిలో భయాందోళనలను సృష్టించుటకు చాలా ప్రయత్నాలు చేశారు. ఈ వార్త నెమ్మది నెమ్మదిగా మదీనా చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ప్రాంతాలకు కూడ చేరుకున్నది. మక్కాకు చెందిన అవిశ్వాసులు యుద్ధం కోసం వస్తున్నారని నలువైపుల నుండి ఆందోళనలను చెలరేగాయి.

**(దాయిరే మాఅరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, సంపుటి 6, పేజి 443, ప్రచురణ బజమే ఇక్బాల్ లాహోర్ 2022)**

అల్లామా ఇబ్నే అబ్దుల్ బర్ ఇలా తెలిపారు. హజ్రత్ అబ్బాస్ రజి ఖురైష్‌ల ఏర్పాట్లను గూర్చి హుజూర్ (స)కు సమాచారంను అందించారు. మక్కాలో ఉన్నటు వంటి ముసల్మానులు అబ్బాస్ రజిను తమ ధైర్యంగా భావించేవారు. కాని హజ్రత్ అబ్బాస్ రజి మాత్రం మదీనాలో హుజూర్ (స) సన్నిధిలో ఉండాలని కోరుకునే వారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు మక్కాలో ఉండడమే చాలా మంచిది అని లేఖ ద్వారా సమాధానం పంపారు. హజ్రత్ అబ్బాస్ రజి పంపించే ప్రతి సమాచారం చాలా వివరణాత్మకముగా ఉంటుంది. ఒక లేఖలో వారు రజి ఇలా వ్రాసారు. ఖురైష్‌ల సైన్యం మీ వైపు బయలుదేరినది. వారు చేరుకోవడానికి ముందే మీరు వారిని ఎదురించుటకు తగిన ఏర్పాట్లన్నియు చేసుకోండి. వారి సైన్యం సుమారు 3వేల వరకు ఉన్నది. ముందుగా 200ల ఆశ్వదళపు సైన్యం, 700ల కవచపు సైన్యం, 3000ల ఒంటెలు, అన్ని రకాల యుద్ధపు ఆయుధాలను తీసుకవస్తున్నారు. **(సీరతున్నబవియ్యతు, రచయిత అలీ ముహమ్మద్ సలాబి, అనువాదం సంపుటి 2, పేజి 561, ప్రచురణ దారుస్సలామ్)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో హజ్రత్ అబ్బాస్ రజి పంపిన సమాచారంను గూర్చి ప్రస్తావించుతూ ఇలా వ్రాసారు. “ బదర్ యుద్ధపు ప్రస్తావనలో ఏ వ్యాపార బృంధమును గూర్చి ప్రస్తావించడం జరిగిందో, అట్టి బృంధపు లాభము మొత్తము 50 వేల దీనారులను మక్కాకు చెందిన నాయకులు తీర్మాణం మేరకు ముసల్మానులకు వ్యతిరేకముగా పోరాడుటకు తగిన ఏర్పాట్లు చేయడం కోసం దారున్నిద్వాలో సురక్షితముగా దాచిపెట్టారు. కావున ఇప్పుడు ఆ ధనమును బయటికి తీశారు. చాలా వేగంగా, ఉద్రేకంతో యుద్ధానికి తగిన ఏర్పాట్లను ప్రారంభించారు. ముసల్మానులకు ఈ యుద్ధ ఏర్పాట్లను గూర్చి తెలియక ముందే, మక్కాసైన్యం ముసల్మానుల ద్వారాల ముందు నిలబడాలని భావించారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు చూపు అన్ని జాగరూకతలను పాటించునట్లు చేసింది. అనగా హుజూర్ (స) తమ పిన్నాన అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి (గోప్యముగా ముసల్మానుడైనందున)ను వారిని మక్కాలోనే ఉండాలని, ఖురైష్‌ల కదలికలను గూర్చి హుజూర్ (స)కు సమాచారం అందించాలని ఖచ్చితమైన నిర్ధేశాలనిచ్చారు. కావున అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి ఈ సందర్భములో బనూ ఘఫ్ఫార్ తెగకు చెందిన ఒక వ్యక్తికి చాలా పెద్ద మొత్తంను వేతనంగా చెల్లిస్తానని వాగ్దానం చేసి మదీనాకు అతనిని పంపారు. అతని ద్వారా ఒక లేఖను పంపుచూ అందులో ఖురైష్‌ల కదళికలను గూర్చి, వారి ఏర్పాట్లను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిపారు. అంతేగాకా ఆ రాయబారికి కేవలం మూడు రోజుల వ్యవధిలోనే హుజూర్ (స)కు ఈ లేఖను అందించాలని గట్టిగా ఆదేశించారు. ఈ రాయబారి మదీనాకు చేరుకున్న సమయానికి దైవికముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ముందు భాగంలో ఉన్నటు వంటి ఖుబా ప్రాంతానికి వెళ్ళారు. కావున ఆ రాయబారి కూడ హుజూర్ (స) వెనకాల ఖుబాకు చేరుకొని హుజూర్ (స)కు ఆ మూసివేసిన లేఖను అందించాడు. హుజూర్ (స) వెంటనే తమ లేఖకుడైన ఉబైబిన్ కాఅబ్ అన్సారి రజికు ఆ లేఖను ఇచ్చారు. ఏమి వ్రాసి ఉన్నదో ఆ లేఖను చదివి వినిపించమని అన్నారు. ఉబై బిన్ కఅబ్ రజి ఆ లేఖను చదివి వినిపించగా, అందులో ఖురైష్‌లకు చెందిన ఒక యుద్ధవీరులతో కూడిన సైన్యం మక్కా నుండి బయలుదేరింది అనే భయంకరమైన సమాచారం ఉన్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ లేఖను విన్న తరువాత ఈ విషయాన్ని ఎవరికి తెలియనీయకుండా జాగ్రతగా ఉండమని ఉబై బిన్ కఅబ్‌ను ఆదేశించారు. ”

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)*

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు, పేజి 482-483)**

మొత్తానికి ఈ సైన్యం బయలుదేరింది. ఈ విషయాన్ని గూర్చి ఇంకా వివరముగా తెల్పుతూ ఈ ఖురైష్‌ల సైన్యం షవ్వాల్ 5వ తేదిన మక్కానుండి బయలుదేరింది అని పేర్కొన్నారు. **(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 183 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ )**

ఈ యుద్ధంలో ఖరైష్‌ల తమ నాయకత్వంను అబూ సుఫ్యాన్‌కు అప్పగించారు. ఆశ్వదళానికి సైన్యాధిపతిగా ఖాలిద్ బిన్ వలీద్ కొనసాగగా, పతాకమును బనూ అబ్దుద్దార్ తెగవారు చేతపట్టుకున్నారు. భర్ఛీలు, ఈటెలను పైకి ఎత్తి పట్టుకొని, కవచాలను ధరించి, ఢాలును ముందు పట్టుకొని, విల్లును, బాణాలను భుజానికి తగిలించుకొని, ప్రతీకారపు జ్వాలలను యదలో నింపుకొని 3వేల మంది యుద్ధ వీరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు మక్కా నుండి మదీనాకు బయలుదేరినారు.

వారిలో 2900 మంది ఖురైష్‌లకు మరియు వారి సమీప బంధు వర్గీయులకు చెందిన వారు కాగా, మిగిలిన 100 మంది కినాన తెగకు చెందినవారు ఉన్నారు. 700 మంది కవచాలను ధరించినవారు, 200 గుర్రాలు, 3000ల ఒంటెలను ముందుగా చెప్పినట్లుగా వెంట తీసుకొని బయలు దేరినారు. మార్గ మధ్యలో కోసుకొని తినడానికి మరికొన్ని ఒంటెలు కూడ ఉన్నాయి. కొట్టడానికి డబ్బులు, త్రాగడానికి ప్రత్యేకమైన మధ్యంను కూడ వెంట తెచ్చుకున్నారు.

**(దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, సంపుటి 6, పుట 441, ప్రచురణ బజమే ఇఖ్బాల్ లాహోర్ 2022)**
**(ఘజ్వాయే ఉహద్, రచయిత ముహమ్మద్ అహ్మద్ బాష్మాయిల్ పేజి 75)**

మరొక చారిత్రక గ్రంథములో ఈ విధముగా గలదు. ఖురైష్‌లు హజ్రత్ అబ్బాస్ రజిను తమతో పాటు యుద్ధం కోసం తీసుకవెళ్ళడానికి ప్రయత్నించారు. కాని అబ్బాస్ రజి బదర్ యుద్ధంలో బంధించబడినప్పుడు తనను ఎవరు కూడ ఎందుకు విడిపించలేదు? అని అలిగినట్లుగా చేసి, అట్టి సాకుతో పట్టించుకోనట్లుగా వ్యవహరించారు.

**(సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 296, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

చాలా మంది మహిళలలు కూడ ప్రతీకారపు జ్వాలలతో నిండియున్నందున పురుషులతో పాటు యుద్ధంలో పాల్గొంటామని పట్టుబట్టినారు. అందుకు ఒక వ్యక్తి సమావేశంను ఏర్పాటు చేయించి మేము మరణాన్ని తలపై పెట్టుకొని వెళ్ళుతున్నాము. ఒకవేళ మేము మా మృత పూర్వీకుల ప్రతీకారం తీర్చుకోని స్థితి ఎదురైనచో మేము ప్రాణాలతో తిరిగిరాలేము, కావున ఇలాంటి స్థితిలో మహిళలు మనకు తోడుగా ఉన్నచో మనలను వారు యుద్ధానికి ప్రేరిపిస్తారు, మనలో ఉత్సాహాన్ని నింపుతారు, బదర్ ఘటలను గుర్తుచేస్తూ మనం ముందుకు వెళ్ళడంలో సహాయ పడుతారు అని తన అభిప్రాయాన్ని తెలిపాడు.

అందుకు నౌఫిల్ బిన్ ముఆవియా దీయిలీ ఇలా అన్నాడు. ఈ మహిళలు మన గౌరవ ప్రతిష్టలకు చిహ్నం. ఒకవేళ మనం ఓటిమిని చవి చూసినచో వారికి జరిగే అవమానం వలన మన ప్రతిష్ట మొత్తం దెబ్బతింటుంది. ఇలా అనేక మంది తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఆ సందర్భములో అబూ సుఫ్యాన్ భార్య అయినా హిందా కూడ అక్కడే ఉన్నది. పురుషుల వైపు నుండి ఈ రెండు రకాల అభిప్రాయాలు వెల్లడికావడంను చూసి ఆమే ఇలా అన్నది. ఓ ప్రజలారా! మీరు ప్రాణాలతో తిరిగి రాలేము అని మీరు ఆందోళన చెందకండి!. మీరు బదర్ నుండి కూడ క్షేమముగానే తిరిగి వచ్చారు కదా!. మీరు మీ భార్య, బిడ్డలను కూడ చూసుకున్నారు కదా!. కావున మీరు మమ్ములను ఈ యుద్ధానికి రాకుండా అడ్డుకోలేరు. ఈ పొరపాటునే మీరు బదర్‌లో చేశారు. ఆ సమయంలో మీరు మీ మహిళలను వెనకకు త్రిప్పి పంపారు. ఒకవేళ మీ భార్యలు మీకు తోడుగా బదర్ యుద్ధంలో పాల్గొని ఉన్నట్టైయితే మిమ్ములను వారు రేచ్చగొట్టేవారు. మీరు ముందుకు వెళ్ళుటకు సహకరించేవారు, విచారకరం! బదర్ మైదానంలో మన ప్రియమైన వారు శత్రువుల చేతిలో చనిపోయారు.

**(హయాతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్, పేజి 379, మక్తబ బుక్ కార్నర్, జీలం)**

మొత్తానికి ఖురైష్‌ల నాయకులు హిందా అభిప్రాయాన్ని ఏకీభవించారు.

| అహాదీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)*

మరియు మహిళలను తమసైన్యంతో పాటు తీసుకవెళ్ళుటకు సిద్ధమైనారు. సైన్యంతో బయలుదేరిన వారి మహిళల సంఖ్య 15గా చెప్పుకోవడం జరుగుతుంది. (ఘజ్వా ఉహద్, ముహమ్మద్ అహ్మద్ బాష్మాయిల్, పేజి 76) వారిలో అబూ సుఫ్యాన్ భార్య హిందా బిన్తే ఉత్బా కూడ ఉన్నది. అదే విధముగా ఇక్రమా బిన్ అబూ జహల్ తన భార్య ఉమ్మే హకీం బిన్తే హారిస్ బిన్ హష్షామ్‌ను తోడుగా తీసుకవెళ్ళాడు. అదే విధముగా హారిస్ బిన్ హష్షామ్ తన భార్య ఫాతిమా బిన్తే వలీద్‌ను తీసుకవెళ్ళాడు. సఫ్వాన్ బిన్ ఉమయ్య తన భార్య బర్జా బిన్తే మస్‌వూద్ రజి ను తన వెంట తీసుకవెళ్ళాడు. ఈమే అబ్దుల్లాహ్ బిన్ సఫ్వాన్ గారి తల్లిగారు. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా పేర్కొన్నాడు. అమర్ బిన్ ఆస్ తన భార్య రయిత బిన్తే మునబ్బిని వెంట తీసుకవెళ్ళాడు. తల్హా బిన్ అబీ తల్హా తన భార్య సులాఖా బిన్తే సఅద్‌ను తీసుక వెళ్ళాడు. ఈమే తల్హా కుమారులైన ముసాఫిఅ మరియు జులాస్ మరియు కలాబిల తల్లి. వీరందరు ఉహద్ రోజున మృతి చెందారు. బనూ మాలిక్ తెగకు చెందిన ఖున్నాస్ బిన్ మాలిక్ ... ఉబై అజీజ్ బిన్ ఉమైర్‌ను వెంట తీసుక వెళ్ళాడు. ఆమే హజ్రత్ ముస్‌అబ్ బిన్ ఉమైర్ గారి తల్లి. మరియు ఉమైర బిన్తే అల్కమా కూడ యుద్ధానికి వచ్చారు. ఈమే బనూ హారిస్ తెగకు చెందిన మహిళ.

యుద్ధం జరుగుతున్న సమయంలో హిందా బిన్తే ఉత్బా వహ్షి వద్దకు వచ్చినప్పుడు లేదా వహ్షియే హిందా వచ్చినప్పుడు ఆమే అతనితో ఇలా అన్నది. అబూ దస్మా. ఇది వహ్షీ యొక్క పేరు. మన మనస్సుకు ప్రశాంతత లభించునట్టి పని చేయుము. ఇతడు ఒక హబ్షీ జాతికి చెందిన బానిస. వహ్షి వద్ద ఒక భర్చి ఉన్నది. అది చాలా తక్కువగా గురి తప్పుతుంది. ఎవరికైన తగిలిన అది వారి ప్రాణాలను తీస్తుంది. ఆ వహ్షి జుబైర్ బిన్ ముత్అమ్ యొక్క బానిస. అతడు వహషిని పిలిచి ఇలా అన్నాడు. నీవు కూడ సైన్యంతో వెళ్ళుము. ఒకవేళ నీవు హంజాను చంపిన లేదా గాయపర్చిన నేను నిన్ను విడిచి పెడతాను. ఎందుకనగా హంజా నా పిన్నాన్న తఅమియా బిన్ అద్దిని హతమార్చినాడు.

ఆ సైన్యం మదీనాకు భిన్నముగా ఉహద్ మైదానంలోని బతన్ సబఖా లోతట్టు ప్రాంతంలో ఉన్నటు వంటి అయినైయిని అనే పర్వతపు ప్రక్కన బస చేసింది. సబఖా కూడ మదీనాలోని అయినైయిని పర్వతం మరియు జుర్ఫ్ ప్రక్కన ఉన్నటు వంటి ఒక ప్రాంతం. జర్ఫ్ మదీనా నుండి 3 మైళ్ళ దూరంలో ఉత్తర దిశలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం. అయినైయిని ఉహద్‌లో ఉన్నటు వంటి మరొక పర్వతపు పేరు. ఉహద్ మరియు దాని మధ్యలో ఒక లోతట్టు ప్రాంతం ఉన్నది. ఖనతా మదీనా మరియు ఉహద్ మధ్యలో ఉన్నటు వంటి మదీనాకు చెందిన మూడు ప్రముఖ లోతట్టు ప్రాంతాలలో ఒకటి. **(సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పేజి 522, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ఫ్రాంగ్ సీరత్, పేజి 87, 146, 216, 239, జవార్ అకాడమి, కరాచి)(సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 296, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

ఇది ఉహద్ పరిసర ప్రాంతాల స్థితి.

యుద్ధ పరిస్థితులను గూర్చి వివరముగా ఇలా లిఖించబడింది. హజ్రత్ అబ్బాస్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖురైష్‌ల సైన్యంను గూర్చి సమాచారంను అందించారు. అమర్ బిన్ సాలమ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంలకు మక్కాకు చెందిన అన్యారాధుల సైన్యం బయలుదేరిన విషయాన్ని తెలియ జేశారు. ఈ విషయం తెలిసి అబూ సుఫ్యాన్ మతి పోయింది. అతనికి తెలిసిపోయింది. ఏమి జరిగిందంటే, అమర్ బిన్ సాలమ్ తమ కొంత మంది మిత్రుల కలసి మఖామే జి తువా కు చేరుకున్న తరువాత సైన్యం నుండి వేరుగా వేగంగా వెళ్ళి మదీనాకు చేరుకున్నాడు. హుజూర్ (స) అవిశ్వాసుల సైన్యపు దాడిని గూర్చిన సమాచారంను అందించాడు. అమర్ బిన్ సాలమ్ యొక్క ఈ బృంధం మదీనా నుండి తిరిగి వస్తున్న సమయంలో అబ్వా ప్రాంతంలో అబూ సుఫ్యాన్ కంటే ముందే రాత్రి వేళ బయలు దేరినారు. అనగా వారు ఆ ప్రాంతంలో ఉండగానే ఇతడు వారిని దాటవేసి ముందుకు వచ్చాడు. ఉదయం వేళ అబూ సుఫ్యాన్ మక్కాకు తిరిగి వస్తున్నప్పుడు (సైన్యాన్ని ముందుకు పంపించి, ఒక్కడే మక్కాకు తిరిగి వచ్చే క్రమంలలో) అమర్ బిన్ సాలమ్ రాత్రివేళలో మక్కా వైపు బయలు దేరిన విషయాన్ని అబూసుఫ్యాన్‌కు చెప్పడం జరిగింది. అబూ సుఫ్యాన్ భయపడుతూ ఇలా అన్నాడు. అల్లాహ్ ప్రమాణం! చేసి చెబుతున్నాను. ఇతడు తప్పకుండా ముహమ్మద్ సల్లల్లాహు అలైఁహి వసల్లం వద్దకు వెళ్ళి మన రాక గురించి సమాచారం అందించి వచ్చాడు. అతడు అతనికి అనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మన గురించి అన్ని విషయాలను తెలియజేశాడు. వారిని ముందుగానే జాగ్రత పరిచాడు. ఇక మన సైన్యం చేరుకోవడానికి ముందే ముసల్మానులు కోటలో దాక్కుంటారు కావచ్చును. ఇలా జరిగినచో మనం వారికి ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేము. మనం మన ఉద్దేశంలో విజయం సాధించలేము. సఫ్వాన్ బిన్ ఉమయ్య వెంటనే ఇలా అన్నాడు. ఒకవేళ వారు కోటలో దాక్కున్నచో, మైదానంలో మనతో యుద్ధం చేయడానికి రాకున్నచో ఇందులో భయపడవలసిన అవసరం ఏమి లేదు. మనం ఔస్ మరియు ఖజ్‌రజ్ వారి ఖర్జూరపు తోటలను నాశనం చేసి వద్దాం. వాటి నష్టాన్ని వారు ఎన్నడు తీర్చుకోలేరు. అలా వారు తమ సంపదను, తమ ఫలములను నష్టపోతారు. ఒకవేళ వారు కోటలో నుండి బయటికి వచ్చి మైదానంలో మనతో పోరాడినచో అప్పుడు కూడ భయపడ వలసిన అవసరం ఏమియు లేదు. ఎందుకనగా మన సంఖ్య వారి కంటే చాలా ఎక్కువగా ఉన్నది. మన ఆయుధాలు కూడ వారి ఆయుధాల కంటే ఎక్కువగా ఉన్నాయి. వారి వద్ద గుర్రాలు లేవు, మనం వద్ద పెద్ద సంఖ్యలో గుర్రాలు ఉన్నాయి. మనం ఈ యుద్ధంలో వారికి వ్యక్తుల పరంగా, ఆర్థిక పరంగా చాల నష్టాన్ని కల్గించే సామార్థ్యంను కల్గియున్నాము. మొత్తానికి వారు మనతో ఏ మాత్రం యుద్ధం చేయలేరు. **(దాయిరే మాఅరుఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, సంపుటి 6, పేజి 443, 444, ప్రచురణ బజమే ఇఖ్బాల్, లాహోర్ 2022)**

ఈ విధముగా వారు తమ ఆంధోళనలను వ్యక్తపరిచారు. మొత్తానికి ఆ సైన్యం మదీనా వైపు బయలు దేరుతూ ఖురైష్‌లు అబ్వా ప్రాంతంలో బస చేసినప్పుడు హిందా బిన్తే ఉత్బా అబూ సుఫ్యాన్‌తో ఇలా అన్నది. మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తల్లి సమాధిని త్రవ్వండి. ఎందుకనగా వారి తల్లి సమాధి అబ్వాలోనే ఉన్నది. ఒకవేళ వారు మీలో ఎవరినైన బంధించినచో మీరు ప్రతి ఒక వ్యక్తికి పరిహారం బదులుగా వారి తల్లి గారి ఒక్కొక్క అవయవాన్ని పంపించండి. చాలా దుష్ట ఆలోచన ఇది. అబూ సుఫ్యాన్ ఈ విషయాన్ని ఖురైష్‌లకు తెలిపాడు. నా అభిప్రాయం కూడ ఇదే అని వారితో అన్నాడు. అందుకు ఖురైష్‌లు ఇలా సమాధానం ఇచ్చారు. మీరు ఈ మార్గాన్ని ఎంచుకోకండి. ఒకవేళ మీరు ఈ మార్గాన్ని ఎంచుకున్నచో బనూ బకర్ వారు మన పూర్వీకుల సమాధులను కూడ త్రవ్వుతారు. **(సబీలుల్ హుదా వర్రషాద్, సంపుటి 4, పేజి 183, దారుల్ కుతుబుల్ ఇల్మియత్).**

ఇది చాలా భయంకరమైన సూచన. దీనిని అనుసరించకండి. మొత్తానికి వారు ఆ మార్గంలో ఎక్కడైతే బస చేసేవారో అక్కడే ఒంటెలను కోసేవారు. (వంటలు చేసుకొని తినేవారు. ) మహిళలు పాటలు పాడుతూ వారిని పూర్తిగా రెచ్చగెట్టేవారు. మధ్యం నిండిన పాత్రలను వారికి అందించేవారు. ఉత్ప్రేరిత పాటలు పాడుతూ స్వయముగా ప్రోత్సాహ్ పర్చేవారు, ఇతరులను భయపెట్టేవారు, ప్రతీకారపు జ్వాలలను రేకిత్తించేవారు. **(దాయిరే మాఅరుఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 6, పేజి 441, నాషిర్ బజమే ఇఖ్బాల్ లాహోర్ 2022)**

మక్కాకు చెందిన అవిశ్వాసుల సైన్యాం అలా ముందుకు సాగుతూనే ఉన్నది. మరోవైపు ముసల్మానులు కూడ తమ స్థాయిలో ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని గూర్చి ఈ విధముగా లిఖించడం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫజాలా కుమారులైన అనస్ మరియు మౌనస్‌లను గురువారం రాత్రి షవ్వాల్ మొదటి దశక రోజులలో గూడచారం కోసం పంపించారు. **(సబీలుల్ హుదా, సంపుటి 4, పేజి 183, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

బహుశా ఆ సందర్భములోనే హుజూర్ (స) ముసల్మానుల సంఖ్యను మరియు శక్తి సామార్థ్యములను తెలుసుకోవడం కోసం మదీనాలో ఉన్నటువంటి ముసల్మానులందరి జనాబా లెక్కలు చేయించాలని ఆదేశించారు. కావున జనాబా లెక్కలు వేయగా అప్పటి వరకు 1500ల మంది ముసల్మానులు ఉన్నారని తేలింది. నాటి పరిస్థితుల దృష్ట్యా ఈ సంఖ్యను చాలా పెద్ద సంఖ్యగా భావించేవారు. కావున ఆ సమయంలో కొందరు అనుచరులు ఆనందంతో " ఇప్పుడు మన సంఖ్య 1500ల వరకు చేరుకున్నది. ఇక మనకు ఇంకెవరి భయం?" అని కూడ అనుకోసాగారు. కాని వారిలోనే మరొక అనుచరుడు ఇలా అన్నాడు. ఆ తరువాత నుండి మాపై ఎన్ని కష్టాలు వచ్చాయనగా కొన్ని సందర్భాలలో మేము రహస్యముగా నమాజ్ చదవవలసి

| **వర్తమాన ఖలీఫా వాక్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**
**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును**
**CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN**
**CONTACT NO:98884 45694 (SABIR AHMAD)**

వచ్చింది. మరొక సందర్భములో ఇంతకు పూర్వము కూడ ముసల్మానుల జనాబా లెక్కలు చేయించగా, ఆ సమయంలో 600 ల నుండి 700ల వరకు అని తేలింది.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 483)**

మొత్తానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గూడచారిగా పంపిన ఇద్దరు అనుచరులు అఖీఖంలో ఖురైషీలను చూశారు. వెంటనే వారు తిరిగి వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి అవిశ్వాసుల సైన్యం గురించి వివరముగా తెలిపారు. ఈ అఖీఖ్ అనే పేరుతో అరబ్ ప్రాంతంలో అనేక లోతట్టు ప్రాంతాలున్నాయి. అన్నిటికంటే ప్రధానమైన లోతట్టు ప్రాంతం మదీనా సమీపంలో ఉన్న ప్రాంతం. ఈ ప్రాంతం మదీనాకు దక్షిణ పశ్చిమ దిశ నుండి ఉత్తర తూర్పు దిశ వరకు విస్తరించి ఉన్నది. (నైరుతి నుండి వాయివ్యం వరకు) ఇందులోనే మదీనా మునవ్వరాకు చెందిన మిగిలిన లోతట్టు ప్రాంతాలన్నియు కలిసి ఉన్నాయి.

**(ఫ్రాంగ్ సీరత్, పేజి 204, జవాహిర్ అకాడమీ కరాచి)**

మొత్తానికి ఆ ఇరువురు వచ్చి అవిశ్వాసుల సైన్యం తమ ఒంటెలను, గుర్రాలను ఉరైజ్ ప్రాంతంలోని పంట పొలములో వదిలి వేశారని తెలిపారు. ఉరైజా కూడ మదీనా నుండి 3 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక ఖర్జూర తోటలు గల ప్రాంతం.

**(సీరత్ ఇన్సైక్లోపీడియా, సంపుటి 6, పుట 65-66)**

అక్కడ ఉన్నటు వంటి మొత్తం పచ్చికను వారు ఒంటెలను మేపారు. అవిశ్వాసులు బుధవారం రోజున ఖనాత లోతట్టు ప్రాంతంలో బస చేశారు. గురువారం, శుక్రవారం వారి ఒంటెలు ఆ లోయలోని పచ్చికను మేశాయి. వారు ఏ మాత్రం పచ్చికను మిగల్చలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబాబ్ బిన్ ముంజిర్ రజిను కూడ అటువైపు పంపించారు. వారు రజి కూడ వారిని చూసి తిరిగి వచ్చారు. వారి సామాగ్రి మరియు సంఖ్యను గూర్చి అంచనా వేసి తెలిపారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నీవు వారిని గూర్చి ఎవరికి ఏమియు చెప్పకుము. **హస్బునల్లాహు వ నిఅమల్ వకీల్ అల్లాహుమ్మ బబియక అజూలు వ బిక అసూలు.** మనకు అల్లాహ్‌యే చాలును. అతడే మంచి సహాయకుడు. ఓ అల్లాహ్! నీ సహాయంతోనే నేను వారిని ముట్టడిస్తాను. నీ సహాయంతోనే నేను వారిపై దాడి చేస్తాను. ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగల నాయకులు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్ రజి, హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజిలు అన్యారాధులు ఎక్కడ రాత్రివేళ దాడి చేస్తారో అనే ఆలోచనతో శుక్రవారం రాత్రియే ఆయుధాలను ధరించి మస్జిద్‌కు చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గుమ్మం వద్ద కాపాలాగా ఉన్నారు. అదే విధముగా మదీనాకు కూడ ఉదయం వరకు కాపాల ఇవ్వడం జరిగింది.

**(సబీలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 4, పేజి 183-184, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (సీరతుల్ హల్బియా సంపుటి 2, పేజి 297, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

మక్కాకు చెందిన అవిశ్వాసులు ముసల్మానులు మదీనా నుండి బయలు దేరుటకు ముందే ఖనాత అనే లోయ ప్రాంతానికి చేరుకొని ఉప్పు స్వభావం మరియు బురధ ప్రాంతంలో గుడారాలను ఏర్పాటు చేసుకున్నారు.

**(ఘజ్వా ఉహద్, ముహమ్మద్ అహ్మద్ బాష్మాయిల్ పేజి 97)**

మదీనా మునవ్వరాకు తూర్పు, పడమర, దక్షిణ దిక్కులలో ధట్టమైన ఖర్జూరపు తోటలున్నాయి. వాటిని దాటుతూ ఒక నగరంపై, ఒక గ్రామంపై దాడి చేయడం అంత సులుభమైన విషయం కాదు. ఎందుకనగా ఆ తోటలలో చాలా కష్టముగా ఒక్కొక్కరు మాత్రమే ముందుకు వెళ్ళగలరు. ఇలాంటి పరిస్థితులలో దాడి చేసేవారు చాలా సులువుగా ప్రాణాలో కోల్పోవచ్చును. కేవలం ఉత్తర దిశ నుండి మాత్రమే దాఢి చేయుటకు అవకాశం గలదు. అందుకు ఖురైషీలు ఉత్తర పశ్చిమ (వాయువ్య) దిశలో గుడారాలను వేసుకున్నారు. జనాలందరు ఒకే చోట నివసించడం లేదు. కొందరు పర్వతాల మధ్యలో, మరి కొందరు మైదానాలలో, వీధులను ఏర్పాట్లు చేసుకోని నివాసించేవారు. కొన్ని తెగల వారు తమ తమ వ్యవసాయ భూములలో, తోటలలో నివాసం ఉండేవారు. చాలా మంది రెండస్తుల భవనాలను నిర్మించుకున్నారు. వారు అన్ని ఆపద వేళలలో తమ భార్య, పిల్లలను పై అంతస్తులోకి పంపేవారు. ఆపై ఎలాంటి ఆందోళనలు లేకుండా వారు క్రింది అంతస్తు నుండి దాడి చేయువారిని ఎదుర్కొనేవారు.

**(ఘజ్వాతున్నబియ్యా సల్లల్లాహు అలైహి వసల్లం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, పేజి 63-64)**

మరొక చరిత్ర కారుడు ఇలా వ్రాసాడు. శత్రువు సైన్యం ముస్లిం సైన్యం మరియు మదీనాలో ఉన్నటు వంటి దాంభికులు, యూదులు, యుద్ధం చేయలేని స్థితిలో ముస్లింలు, పిల్లలు, మహిళలు ఉన్నటు వంటి మదీనా నగరం మధ్యలో ఉదయం వరకు ఆటంకంను ఏర్పరుస్తూ ఉన్నది.

**(ఘజ్వాతే ఉహద్, ముహమ్మద్ అహ్మద్ బాష్మాల్ పేజి 99)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఈ విషయాన్ని వివరముగా తెల్పుచూ ఇలా పేర్కొన్నారు. సుమారు హిజ్రి 3వ సంవత్సరం, రమజాన్ మాసపు చివరిలో మరియు షవ్వాల్ మాసపు ప్రారంభంలో ఖురైషీల సైన్యం మక్కా నుండి బయలు దేరింది. ఆ సైన్యంలో అరబ్‌కు చెందిన ఇతర జాతుల యుద్ధ వీరులు కూడ అధికముగానే ఉన్నారు. వారందరికి అబూ సుఫ్యాన్ సైన్యాధ్యక్షుడు. సైన్యం మొత్తం 3వేలు ఉంటుంది. వారిలో 700ల మంది కవచాలను ధరించారు, స్వారి చేయు సాధనాలు కూడ గలవు. అనగా 200ల గుర్రాలు, 3వేల ఒంటెలు. యుద్ధ సామాగ్రి, ఆయుధాలు కూడ చాలా పెద్ద మొత్తంలోనే ఉన్నాయి. మహిళలు కూడ వెంట ఉన్నారు. వారిలో అబూ సుఫ్యాన్ భార్య హిందా, ఇక్రమా బిన్ అబుజహల్, సఫ్వాన్ బిన్ ఉమయ్య, ఖాలిద్ బిన్ వలీద్ వంటి ఇతర నాయకుల భార్య లు కూడ ఉన్నారు. ఈ మహిళలు అరబ్‌కు చెందిన పురాతన సాంప్రదాయం ప్రకారం పాటలు పాడుటకు, ఉత్సాహపర్చుటకు కావల్సిన సామాగ్రిని కూడ వెంట తెచ్చుకున్నారు. తద్వారా రెచ్చగొట్టునట్టి పద్యాలు పాడుతూ, డబ్బులు మ్రోగిస్తూ సైన్యంలో ఉత్తేజం నింపవచ్చునని భావించారు. ఖురైషీల ఈ సైన్యం 10నుండి 11 రోజులు ప్రయాణించిన తరువాత మదీనా సమీపంనకు చేరుకున్నది. మదీనా చుట్టుచూసి మదీనాకు ఉత్తర దిశలో ఉహద్ పర్వతపు ప్రాంతంలో బస చేశారు. ఆ ప్రాంతానికి సమీపంలోనే ఉరైజ్ అనే పచ్చిక బైళ్ళ మైదానాలున్నాయి. ఆ మైదానాలలోనే మదీనాకు చెందిన పశువులు మేతు మేసేవి. కొంత వ్యవసాయం కూడ చేయబడేది. ఖురైషీలు అన్నింటి కంటే ముందుగా పచ్చిక బైళ్ళపై దాడి చేశారు. ఇష్టం వచ్చినట్లు చేశారు. తీవ్ర నష్టాన్ని కల్గించారు. సైన్యం తమ సమీపంనకు వచ్చిందని తమ రాయబారుల ద్వారా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినప్పుడు హుజూర్ (స) హుబ్బాబ్ బిన్ ముంజిర్ అనే అనుచరుడిని పంపించి శత్రువుల సంఖ్య మరియు ఆయుధ సామాగ్రిని గూర్చి తెలుసుకొని రమ్మన్నారు. అంతేగాకుండా ఒకవేళ శత్రువులు సంఖ్యా పరంగా ఎక్కువగా ఉన్నచో, ముసల్మానులకు ఆపద కల్గించునట్లు ఉన్నచో ముందే తెల్పినట్లుగా అందరి ముందు సమాచారం ఇవ్వకుండా ఒంటరిగా ఉన్నప్పుడు నాకు సమాచారంను అందించాలని గట్టిగా చెప్పడం జరిగింది. తద్వారా ముసల్మానులలో పిరికి తనం ఏర్పడకూడదు. మొత్తానికి హుబ్బాబ్ రజి గోప్యమైన మార్గం ద్వారా వెళ్ళి ఎంతో చురుకుగా చాలా తక్కువ సమయంలోనే తిరిగి వచ్చాడు. ఆపై ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పూర్తి అంశాలను గూర్చి వివరముగా తెలిపాడు. సైన్యం వచ్చిన విషయం మదీనా వారికి తెలిసిపోయింది. ఉరీజ్ ప్రాంతంపై సైన్యం చేసిన దాడిని గూర్చి, ఏ విధముగా వారు తోటలను నాశనం చేశారు అనే విషయంను గూర్చి కూడ అందరికి తెలిసిపోయింది. కాని సాధారణ ప్రజానికానికి ఎంత మొత్తంలో సైన్యం వచ్చింది అనే విషయాన్ని తెలియనివ్వలేదు. అయినా కూడ ఆ రాత్రి మదీనాలో చాలా కష్టముగా, భయంగా గడిచింది. ప్రముఖ అనుచరులందరు రాత్రివేళలలో ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహము చుట్టు కాపల కాసారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పేజి 483-484)**

ఉహద్ యుద్ధం ఏర్పాట్ల కోసం సలహాసమితిని ఏర్పాటు చేసినప్పుడు, ఆ మధ్య కాలంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంఒక కలను చూసినట్లు తెలిపారు. రాత్రి నేను ఒక కలను చూశాను. ఒక ఆవును బలి ఇవ్వడం జరుగుతుంది. నా ఖడ్గమైన జుల్ఫూఖార్ పదును తగ్గిపోయింది. మరొక కథనములో ఈ విధమైన పదాలు గలవు. నా ఖడ్గపు పిడికిలి విరిగిపోయింది. మరొక కథనములో నేను కలలో చూశాను. నా ఖడ్గమైన జుల్ఫూఖార్ పడికిలి పగిలి పోయింది. ఈ రెండు విషయాలు ఏదో కీడును సూచిస్తున్నాయి. ఆ తరువాత నేను మరల కలలోనే ఇలా చూశాను. నేను ఒక పటిష్టమైన కవచంలో చేతిని దాచుకున్నాను. మరొక కథనములో ఈ విధముగా గలదు. నేను ఒక గట్టి కవచాన్ని ధరించాను. నేను ఒక ఆంభోతుపై స్వారి చేస్తున్నాను. అనుచరులు రజి ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దీని అర్థమేమిటి? అని అడిగారు. హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు. ఆవు విషయానికి వచ్చినచో నా అనుచరులలో కొందరు వీరమరణం పొందుతారని సూచించడం జరిగింది. మరొక కథనములో ఈ విధముగా గలదు. బలి ఇస్తున్న ఆవు యొక్క కల అర్థమేమనగా, మనలో కొంత మంది వీరమరణంను పొందుతారు. ఇకపోతే నా ఖడ్గము పిడికిలి పగిలిపోయే విషయంను చూసినచో నా కుటుంబ సభ్యులలో గాని లేదా నా వంశానికి చెందిన వారిలో ఎవరైన వీరమరణం పొందవచ్చును. మరొక కథనములో ఈ విధముగా గలదు. నా ఖడ్గపు పదును పోవడం అనగా మీలో ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్లదు. అనగా నా వంశీయులు కాని వారికి ఎలాంటి హాని జరుగదు. ఇక్కడ ఫులూల అనే పదాన్ని ఉచ్చరించడం జరిగింది. దీని అర్థమేమనగా ఖడ్గపు పదను పోవడం లేదా ఖడ్గమునకు పగుళ్ళు రావడం లేదా విరిగిపోవడం అనే అర్థాలు వస్తాయి. దీని అర్థమేమనగా రెండు ఆపదలు రాబోతున్నాయి. పటిష్టమైన కవచం అనగా మదీనా, ఆంభోతు అనగా శత్రువు సేనల మిత్రపక్ష నాయకుల మరణం అని తెలిపారు.

మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయాలన్నింటిని తెల్పిన తరువాత సలహా ఇవ్వమని అడిగారు. ఇబ్నే ఉత్బా, ఇబ్నే ఇస్‌హాఖ్ మరియు ఇబ్నే సఅద్ వంటి వారు ఇలా పేర్కొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ కలను శుక్రవారం రాత్రి చూశారు. ఉదయం కాగానే హుజూర్ (స) అనుచరుల వద్దకు వచ్చారు. అల్లాహ్ తాలాను స్మరించుకున్నారు. ఆ తరువాత తమ కలను వినిపించారు. ఆపై ఇలా అన్నారు. ఒకవేళ మీరు అభిప్రాయపడినచో మదీనాలోనే ఉండండి. పిల్లలను మరియు మహిళలను మనం కోటలోకి పంపించి వేద్దాము. ఒకవేళ శత్రువులు బయటనే ఉన్నచో అది వారికి చెడు చేస్తుంది. ఒకవేళ వారు మన నగరంలోకి ప్రవేశించినచో మనం వారిని మన వీధులలో ఎదుర్కొందాము. మన దారులనుగూర్చి వారి కంటే ఎక్కువగా మనకే తెలుసు. మట్టి దిబ్బల మీది నుండి కూడ శత్రువులపై రాళ్ళ వర్షం కురిపించవచ్చును. మన పూర్వీకులు మదీనాను నిర్మాణ పరంగా చాలా సురక్షితముగా నిర్మించారు. మదీనా ఒక కోటలాగ ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చినటు వంటి ఈ అభిప్రాయాన్నే ప్రముఖ ముహాజిర్ మరియు అన్సార్ అనుచరులు ఏకీభవిస్తున్నట్లుగా తెలిపారు. అబ్దుల్లాహ్ బిన్ ఉబై కూడ ఈ సలహానే ఇచ్చాడు. కాని ముసల్మానులకు చెందిన ఒక వర్గం మాత్రం అందులో ఎక్కువగా యువకులే ఉన్నారు, పైగా వీరు గతంలో బదర్ యుద్ధంలో పాల్గొనలేదు కావున, శత్రువులతో పోరాడాలనే తపన మరియు వీరమరణం పొందాలనే ఉత్సాహం అధికంగా కల్గియున్నందున ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్(స)! మీరు మమ్ములను మదీనా నుండి బయటికి శత్రవుల వద్దకు తీసుకొని వెళ్ళండి, మనం పిరికి వారమని వారు భావించకూడదు. అందుకు అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! మదీనాలోనే ఉందాము. మదీనా నుండి బయటికి వెళ్ళకూడదు. అల్లాహ్ ప్రమాణం! మేము మదీనా నుండి ఎప్పుడు బయటికి వెళ్ళి యుద్ధం చేసినా ఓడిపోయేవారము. కాని మదీనాలోకి శత్రువు వచ్చి పోరాడినచో మేమే వారిపై విజయాన్ని సాధించేవారము.

**(సీరతుల్ హల్బియా, సంపుటి 2, పేజి 297-298, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 185, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి, సఅద్ బిన్ ఉబాదహ్ రజి, నుఅమాన్ బిన్ మాలిక్ రజిలు ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్! (స) ఒకవేళ మనం మదీనా నుండి బయటికి వెళ్ళి యుద్ధం చేయనిచో, మనం యుద్ధం చేయడానికి భయపడుతున్నామని, అందుకే మనం బయటికి రాలేదని శత్రువులు భావిస్తారు, ఫలితముగా వారికి మనకు వ్యతిరేకముగా ధైర్యం కూడ పెరుగవచ్చును అని మేము ఆందోళన చెందుతున్నాము. బదర్‌లో మీకు (స) తోడుగా 313 మంది అనుచరులు ఉన్నప్పుడే అల్లాహ్ తాలా మీకు సహాయాన్ని అందించి విజయాన్ని చేకూర్చినాడు. నేడు మనం సంఖ్యా పరంగా కూడ ఎక్కువగానే ఉన్నాము.

అయ్యాస్ బిన్ ఔస్ బిన్ అతీక్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఆ బలి ఇచ్చే ఆవును పోలిక భాగ్యం తమకే దక్కాలని బనూ అబ్దుల్ అష్హల్ తెగవారు ఆశిస్తున్నారు. ఆవును బలి ఇస్తున్నట్లుగా కలలో చూడడం జరిగింది. కావున మేమే ఆ ఆవును పోలిన వారము అనగా వీరమరణం పొందువారము మేము కావాలని ఆశిస్తున్నాము అని తెలిపారు. వారే గాకుంగా మరి కొందరు కూడ ఇలాగే అన్నారు. రెండు లాభాలలో ఒకటి విజయం లేదా వీరమరణం. అల్లాహ్ ప్రమాణం! మా ఇళ్ళలోకి ప్రవేశించాలని అరబ్‌లు ఆశపడకూడదు. హజ్రత్ హంజా రజి ఇలా విన్నవించుకున్నారు. మీ పై దైవ గ్రంథమును అవతరింపజేసిన అల్లాహ్ ప్రమాణం! మదీనా నుండి బయటికి వెళ్ళి శత్రువులతో పోరాడేంత వరకు నేను ఈ రోజు భోజనం చేయను. కావున వారు శుక్రవారం మరియు శనివారం రెండు రోజులు ఉపవాసం పాటించారు. వారు వీరమరణం పొందిన సమయంలో కూడ ఉపవాసంతోనే ఉన్నారు.

**(కితాబుల్ మఘాజి, లిల్ వఖ్దీ, సంపుటి 1, పుట 194)**

నుఆమాన్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు. ఓ రసూలుల్లాహ్! మీరు మమ్ములను స్వర్గం నుండి దూరం చేయకండి. నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి అల్లాహ్ ప్రమాణం! నేను తప్పకుండా స్వర్గంలోకి ప్రవేశిస్తాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా ఎలా? అని ప్రశ్నించారు. అందుకు అతడు ఇలా సమాధానం ఇచ్చాడు. ఎందుకనగా, నేను అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైంహి వసల్లంను ప్రేమిస్తున్నాను. మరొక కథనములో ఈ విధముగా గలదు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడని, మరియు నిస్సందేహముగా ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను. నేను యుద్ధం రోజున పారిపోను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నీవు సత్యం పలికావు. అలా వారు ఆ యుద్ధంలో వీరమరణంను పొందారు. మాలిక్ బిన్ సినాన్ ఖుద్రీ మరియు అయాస్ బిన్ అతీక్ మరియు మరొక బృంధం యుద్ధం చేయుటకు రావాలని ప్రజలందరిని ఉత్సాహపరిచారు.

**(సబీలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 4, పేజి 186, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇలా వివరముగా తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను ఏకం చేసి, వారికి ఖురైష్‌లు చేస్తున్న దాడిని గూర్చి తెలిపి, మదీనాలో ఉండి యుద్ధం చేద్దామా? లేదా మదీనా నుండి బయటికి వెళ్ళి యుద్ధం చేద్దామా? అని సలహాలు అడిగారు. సలహాలు సేకరించుటకు ముందు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌ల దాడులను గూర్చి, వారి హింసాత్మక ఉద్దేశాలను గూర్చి ప్రస్తావించారు. ఆపై ఇలా అన్నారు. ఈ రోజు రాత్రి నేను ఒక కలను చూశాను. ఆ తరువాత హుజూర్ (స) ఆ కలను వినిపించారు. ఇంతకు ముందే ఆ కలను గూర్చి ఇక్కడ ప్రస్తావించాను. అనుచరులు ఆ కల యొక్క అర్థాన్ని అడిగారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆవును బలి ఇవ్వడం అనగా నా అనుచరులలో కొందరు వీరమరణం పొందుతారు అని నేను భావిస్తున్నాను. నా ఖడ్గపు కొన విరిగిపోవడం అనగా నా బంధువులలో నాకు చాలా ఇష్టమైనవారు వీర మరణం పొందుతారని లేదా బహుశా స్వయముగా నాకే ఏదైన బాధ కలుగవచ్చునని అర్థం. అదే విధముగా కవచంలో చేతిని వేయడం అనగా నా అంచనా ప్రకారం శత్రువుల ఈ దాడిని ఎదుర్కొవడం కోసం మనం మదీనాలోనే ఉండి పోరాడడం చాలా ఉత్తమం అనిపిస్తుంది. ఆంభోతుపై స్వారి చేయడం అనగా శత్రువు సేనల నాయకుడు లేదా పతాకంను పట్టుకున్న వ్యక్తి ఇన్షా అల్లాహ్ ముసల్మానుల చేతిలో హతమవుతాడు అని అర్థం. ఆ తరువాత హుజూర్ (స) " ఇప్పుడు ఉన్నటు వంటి పరిస్థితులలో ఏమి చెద్దాం?" అని అనుచరుల నుండి సలహా కోరారు. ముందుగా ప్రస్తావించినట్లుగానే అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కలకు ప్రభావితులై, లేదా ఆ సమయంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, మదీనాలోనే ఉంటూ పోరాడుదాం అని తమ అభిప్రాయాన్ని తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆ అభిప్రాయాన్ని అంగీకరించారు. కాని నవయవ్వనంలో ఉన్నటు వంటి అనుచరులు మరియు బదర్ యుద్ధంలో పాల్గొనలేని అనుచరులు మరియు ఈ ధార్మిక సేవకై తమను తాము వీరమరణం కోసం అర్పించుకొనుటకు తహతహలాడి పోయేవారు నగరం నుండి బయటికి వెళ్ళి , విశాల మైదానంలోనే శత్రువులతో పోరాడుదాం అని పదే పదే అభ్యర్థించారు. వారు ఎంతగా అభ్యర్థించారనగా, తమ అభిప్రాయాన్ని ఎంతగా వినిపించారనగా వారి ఉత్సాహంను చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి అభ్యర్థనను అంగీకరించారు. మనం విశాల మైదానంలోకి వెళ్ళి అవిశ్వాసులతో యుద్ధం చేద్దాం అని తమ నిర్ణయాన్ని వినిపించారు. ఆ తరువాత జుమా నమాజ్ చదివిన తరువాత హుజూర్ (స) ముసల్మానులలో ఉత్సాహంను నింపారు. దైవ మార్గంలో యుద్ధం చేయు సంకల్పంతో ఈ యుద్ధంలో పాల్గొని పుణ్యమును పొందాలని సూచించారు.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పేజి 484-485)**

ఇందుకు చెందిన మిగిలిన అంశాలను తరువాత ఇన్షా అల్లాహ్ ప్రస్తావించుతాను.

ఫలస్తీనీయుల కోసం దుఆలు చేయండి. యుద్ధం నిలిపిన తరువాత మరల వారిపై లెక్కలేనంతగా బాంబులు కురిపించవచ్చును. అమాయక ప్రజలను హతమార్చవచ్చును. ఎంతగా దౌర్జన్యం చేస్తారో ? అల్లాహ్‌కే తెలియును. వారి భవిష్యత్తు విషయంలో అగ్రదేశాల ఆలోచనలు చాలా భయంకరముగా ఉన్నాయి. అందుకోసమే వారి కోసం తప్పకుండా దుఆలు చేయండి. అల్లాహ్ కరుణించుగాకా!.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## "దైవానుగ్రహాల అవతరణ, అహ్మదియ్య జమాతు అభివృద్ధి".
## జల్సా సాలాన ఉపన్యాసం ఖాదియాన్ 2023.

**(గత సంచికత 24వ పేజి తరువాత)**

ఇస్లాం ఇస్లాం ప్రచురణకు ఐదు శాఖలు;

గౌరవ శ్రోతలారా! దైవ భవిష్యవాణుల ప్రకారం పద్నాల్గవ శతాబ్దపు ముజద్దిద్ మసీహ్, మహ్దీ కాలంలోనే ఇస్లాం పునర్వైభవము రావలసి ఉంది. కావున హజ్రమ్ మసీహ్ మౌఊద్ (అ.స) 1891లో ఇస్లాం వాగ్దాన అభివృద్ధి, పునర్వ వైభవాన్ని తీసుకురావడం కోసం ఐదు అంశాలను ప్రారంభిస్తునట్టు ప్రకటించారు;-

ఐదు అంశాలు :

1) రచన, ప్రచురణ

2) కరపత్రాలు

3) అతిథుల రాక

4) పుస్తకాలు

5) అనుయాయులు, అనుచరుల పరంపర.

అహ్మదియ్య జమాతు స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ కాలంలో ఇస్లాం వృక్ష ఈ శాఖలు పచ్చగా ఉన్నాయి. మరియు అల్లాహ్ తాలా సహాయ, సహాకారాలు మరియు అనంతమైన అనుగ్రహాలు, శుభాల ఫలితంగా పెరిగి, పెద్దదై అద్భుతమైన ఫలాలను అందిస్తున్నది. వారి (అ.స) మరణం తర్వాత దైవవాగ్దానాల ప్రకారం జమాతులో అహ్మదియ్య ఖిలాఫతు ఏర్పడింది. దాని ప్రతి శుభ కాలంలో ఇస్లాం ప్రచురణ కార్యము నిత్యం కొనసాగుతు, దాని శాఖలు నిత్యం విస్తరిస్తూనే ఉన్నాయి. ఐదవ ఖిలాఫత్ యొక్క విప్లవాత్మక కాలంలో "ఇన్నీ మఅక యా మస్రూర్" వాగ్దానం అద్భుతంగా పూర్తి అవుతుండడాన్ని మనం మన కళ్ళారా చూస్తున్నాము. సమయాభావం ప్రకారం ఆ శాఖల గురించి క్లుప్తంగా ప్రస్తావిస్తాను.

1) ధర్మ ప్రచురణకు రచన, పుస్తకాలు ప్రథమ శాఖ;- ధర్మ ప్రచురణ యొక్క ఈ ఐదు శాఖల్లో మొదటి శాఖ "రచన, పుస్తకాలు" ఈ శాఖ ఆధ్వర్యంలో ఇస్లాం ప్రచురణ కార్యాల్లో హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) కాలము నుండే అల్లాహ్ తాలా యొక్క అనంత వరాలు కురుస్తున్నాయి. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) కాలం నుండే రచన, గ్రంథాల పనిలో వ్యతిరేకులు 70అల్మారీల గురించి విమర్శించేవారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రచురతమవుతున్న లెట్రేచర్ డెబ్బైయే కాదు 700వందలు కాదు, 7 వేలు కాదు, అతిశయోక్తి కాకుండా 7లక్షల అల్మారీలు కూడా సరిపోవు. కొన్ని వేలతోనే ప్రారంభమైన పుస్తకాల ప్రచురణ, ఐదవ ఖిలాఫత్ కాలంలో నేడు అల్లాహ్ లక్షల్లోకి చేరుకున్నది. అనేక దేశాల్లో జమాతు స్వంత ప్రెస్‌లు ఏర్పాటైనాయి. వాటిలో ప్రతి సంవత్సరం ఇస్లాం ప్రచురణ కై ప్రతి రోజు లక్షల సంఖ్యలో పుస్తకాలు ప్రచురితమవుతున్నాయి. ఐదవ ఖిలాఫత్‌లో సంవత్సరానికి 9 నుండి 10 లక్షల పుస్తకాలేకాక లక్షలాది కరపత్రాలు, లీఫ్లేట్లు ప్రచురితమవుతున్నాయి. ఐదవ ఖిలాఫత్‌లో 19 కంటే అధిక కొత్త భాషల్లో ఖురాన్ కరీమ్ అనువాదము, సంక్షిప్త వివరణ ప్రచురిచడం జరిగింది. ఇలా ఇప్పటి వరకూ జమాతు ఖుర్‌ఆన్ కరీమ్‌ను 76 భాషల్లోకి అనువాదించింది. మరియు లక్షల సంఖ్యలో జమాతు లెట్రేచర్లను అనువాదించింది.

2) ధర్మ ప్రచురణకు రెండవ శాఖ ((ప్రకటణల));- ఇస్లాం ప్రచురణకు రెండం శాఖ ప్రకటణల జారీ. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) మొదటి మూడు సంవత్సరాల్లో జమాతు అవకాశాన్ని బట్టి 20వేల కరపత్రాలు ప్రచురించి, చాలా సంతోషించేది. ఈ సంఖ్య నేడు లక్షల్లోకి వెళ్ళిపోయింది. హుజూర్ అన్వర్ ఖిలాఫత్ జూబ్లీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతీ దేశ జనాభాలో 10శాతానికి జమాతు పరిచయం గల కరపత్రాలు ప్రచురించాలని సూచించారు. అందులో భాగంగా ప్రపంచ అనేక భాషల్లో కోట్లాది కరపత్రాల ద్వారా కోట్లాది ప్రజలకు అహ్మదియ్య జమాతు సందేశం అందింది.

జర్నలిజం ప్రపంచంలో పత్రికలు, సంక్షిప్త సంచికల ఒక శాఖ కలదు. జమాతు వ్యాసాలు ఇతర పత్రికల్లోనూ వేల సంఖ్యల్లో ప్రచురితమవుతుంటాయి. వాటి ద్వారా కోట్ల మంది ప్రజలకు ఇస్లాం అహ్మదియ్యతు సందేశము అందుతున్నది.

21వ శతాబ్దంలో ఐదవ ఖిలాఫతు కాలంలో జర్నలిజం మాస్ మీడియాగా మారింది. దీని ఆధ్వర్యంలో టెలివిజన్, రేడియో చానల్స్ ద్వారా కూడా ఇస్లాం ప్రచారము జరుగుతున్నది. 8 ఏం.టీ.ఏ చానల్లు, 27 రేడియో చానల్లు రాత్రింభవళు ళ్ళ అహ్మదియ్య సందేశాన్ని ప్రపంచ వివిధ భాషల్లో ప్రపంచ అంచుల వరకు చేరవేస్తున్నాయి.

3) ధర్మ ప్రచురణకు మూడవ శాఖ (అతిథుల రాక, సందర్శణ);- ధర్మ ప్రచురణకు మూడవ శాఖ అతిథుల రాక, సందర్శణగా ఉంది. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) "ఏడు సంవత్సరాల్లో 60వేల కంటే ఎక్కువ మంది అతిథులు వచ్చిఉంటారు."

**(ఫతహ్ ఇస్లాం-రూహానీ ఖజాయిన్, సంపుటి; 3, పేజీ; 14)**

ఖలీఫాలందరీ కాలంలో మాదిరిగానే హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ అత్యంత బిజీగా ఉన్నప్పటికీ జమాతు సభ్యుల, ఇతర పనుల కోసం వచ్చే జమాతేతరుల, మేధావులతో కలువడం. మరియు ప్రతీ సంవత్సరం బ్రిటన్ వార్షిక సభ, ఇతర దేశాల వార్షిక సభలకు వచ్చే జమాతు సభ్యులేకాక, సంవత్సరమంతా వచ్చే సభ్యులు ఉంటారు. 1891వ సం॥లో ఖాదియాన్‌లో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ప్రారంభించిన వార్షిక సభ నేడు80కంటే ఎక్కువ దేశాల్లో జరుగుతున్నది. అక్కడ మసీహ్ మౌఊద్ (అ.స) లంగర్ ఏర్పాటు అవుతుంది. ఈ సభల్లో పాల్గొనే అతిథులు లక్షల్లో ఉంటారు.

అహ్మదియ్య జమాతు వ్యవస్థాపకులు (అ.స) ఖాదియన్ విపత్కర కాలం 1882లో ఈ దైవవాణి అందింది, "వసీత్ మకానక" అనగా! నీ గృహాన్ని విస్తరించుము. ఇందులో అధికంగా అతిథులు వస్తారనే సూచన కలదు. హుజూర్ అలైహిస్సలామ్ అప్పటి ఆర్థిక పరిస్థితి ప్రకారం మూడు పందిళ్లను నిర్మించారు. కానీ ఆ తర్వాత ప్రపంచమంతా హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) కోసం గృహాల విస్తరణ నిత్యం జరుగుతున్నది. ఈ విస్తరణ ఐదవ ఖిలాఫత్‌లో ప్రముఖంగా బ్రిటన్, అమెరికా, కెనడా, జర్మనీ మరియు పాకిస్తాన్, భారత్‌లో కొనసాగుతున్నది. అయితే ప్రథమ కేంద్రం ఖాదియాన్‌లో అల్లాహ్ తాలా ఆకాంక్ష ప్రకారం ఐదవ ఖిలాఫత్‌లో జరుగుతున్న విస్తరణ, నిర్మాణాలు సాటి ఇంతకు ముందు లభించదు.

4) ధర్మ ప్రచురణకు నాల్గవ శాఖ (రచనలు);- ఇస్లాం ప్రచురణలో నాల్గవ శాఖ రచనలు. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) ఇలా తెల్పినారు;- "పైన పేర్కొన్న కాలంలో ఇప్పటి వరకూ 9వేల కంటే ఎక్కువ వచ్చిన ఉత్తరాలకు జవాబు వ్రాయడం జరిగింది."

**(ఫతహ్ ఇస్లాం-రూహానీ ఖజాయిన్, సంపుటి; 3, పేజీ; 23)**

హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) తర్వాత అహ్మదియ్య ఖలీఫాలు ఉర్దూలో కూడా ఉత్తరాలతో పరిచయం, విద్యా, శిక్షణ మరియు అల్లాహ్ వైపు ఆహ్వానము నిత్యం కొనసాగుతున్నది. ఐదవ ఖిలాఫతు శుభసమయంలో జమాతులో లేట్రేచర్ల ప్రచురణలో అసాధారణమైన వేగం తీసుకుంది. ప్రతీ సంవత్సరం ప్రైవేట్ సెక్రేట్రీ కార్యాలయానికి పది లక్షల కంటే ఎక్కువ ఉత్తరాలు వస్తాయి. ఇవేకాక ఇంకా అనేక దేశాల కార్యాలయాల నుండి కూడా రిపోర్ట్‌లు వస్తుంటాయి. ఖచ్చితంగా అల్లాహ్ తాలా యొక్క రహస్య హస్తం ఖిలాఫతుకు నిత్యం సహాయం చేస్తుంది అనడానికి ఇది ఒక నిదర్శనం.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఖలీఫా అయిన తర్వాత నుండి ప్రపంచ శాంతి స్థాపన కోసం ప్రపంచ గొప్ప గొప్ప చక్రవర్తులు, నాయకులకు ఉత్తరాలు వ్రాశారు. ఐదవ ఖిలాఫతు కాలంలో జరిగిన విశిష్ట చారిత్రాత్మక విషయము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ప్రపంచ ప్రమాద నేపథ్యంతో ప్రపంచ పాలకులకు ప్రపంచ శాంతి స్థాపనలో చిత్తశుద్ధితో సహాయ, సహకారాల కోసం ఉత్తరాలు వ్రాశారు.

(5) అనుచరులు మరియు నూతన అహ్మదీయులు.

ఇస్లాం వ్యాప్తికోసం కొనసాగించవలసినటు వంటి 5వ భాగం " అనుచరులు మరియు నూతనంగా బైఅత్ చేయువారి పరంపర. "

40 మందితో ప్రారంభమైన ఈ బృంధం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పవిత్రమైన జీవితంలో 4 లక్షల వరకు చేరుకున్నది. 27 డిసంబర్ 1907 శుక్రవారం జల్సా సాలాన లో హజ్రత్ అఖ్దస్ గారు తమ ప్రసంగంలో ఇలా తెలిపారు. " దీనిని వైభవోపేతుడైన అల్లాహ్ తాలా యొక్క మహాద్భుతంగా చెప్పవచ్చును. ఇంతగా వ్యతిరేకించినా, దూషించినా, మన వ్యతిరేకులు రాత్రింభవళు ళ్ళ తల క్రిందులుగా ప్రయత్నించినా ఈ జమాఅత్ రోజు రోజుకు పెరుగుతూనే పోతుంది. నా అంచనా మేరకు ఇప్పటి వరకు మన జమాఅత్ 4 లక్షల కంటే ఎక్కువ సభ్యులను కల్గియున్నది. ఇది చాలా గొప్ప మహాత్యం. మన వ్యతిరేకులు రాత్రింభవళ్ళు ప్రయత్నిస్తుంటారు. ప్రాణాలను అడ్డం పెట్టి రకరకాల ప్రణాళికలను రూపొందిస్తుంటారు. ఈ జమాఅత్‌ను మూసివేయించడం కోసం తమ శక్తి సామార్థ్యము లన్నింటిని ఖర్చు చేస్తుంటారు. అయినా కూడ అల్లాహ్ తాలా మన జమాఅత్‌ను అభివృద్ధి చేస్తూ పోతున్నాడు.

**(మల్ఫూజాత్ సంపుటి 5, పేజి 374, నూతన ప్రచురణ)**

నేడు 5వ ఉత్తరాధికారిత్వపు పరంపరలో అహ్మదియ్య జమాఅత్ స్థాపన 213 దేశాలలో జరిగింది. ఇందులో 38 దేశాలలో 5వ ఖలీఫాగారి శుభప్రదమైన

కాలంలో అహ్మదియ్యత్ స్థాపించబడింది. 40 మందితో కూడిన ఆ బృంధపు సంఖ్య తరువాత 100లలోకి మారింది. ఆ తరువాత వేలలోకి, ఆ తరువాత లక్షలలోకి, ఇప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన కోట్లాది సంఖ్యకు చేరుకున్నది. కేవలం 5వ ఖలీఫా గారి శుభప్రదమైన 20 సంవత్సరాల కాలంలోనే ఒక కోటి వరకు సహృదయులు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 2022-23వ సంవత్సరపు బైఅత్ చేయువారి సంఖ్య 2 లక్షల 17వేల 168. 1016 నూతన ప్రాంతాలలో మొదటిసారిగా అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడింది. ప్రపంచ వ్యాప్తముగా 330 నూతన జమాఅత్‌లు స్థాపించబడ్డాయి. నిర్మాణం చేపట్టిన నూతన మస్జిద్‌లు మరియు జమాఅత్‌కు లభించిన మస్జిద్‌ల సంఖ్య 185 కాగా, అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ మధ్య కాలంలో 124 మిషన్ హౌజ్‌లు నూతనంగా ఏర్పడ్డాయి. (హుజూర్ అన్వర్ గారిప్రసంగం, జల్సా సాలాన ఇంగ్లాండ్ 2023)

**నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి అల్లాహ్ తాలా 1898లో దైవవాణి ద్వారా ఉద్దేశించి ఇలా తెలిపాడు. " నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు చేరవేస్తాను. " ఈ ఒక్క దైవవాణియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యనిదర్శనంకు ఒక గొప్ప ఆధారం. ప్రపంచపు ప్రతి కోణం, ప్రతి అంచు వరకు అహ్మదియ్యత్ యొక్క తేజస్సును చేరవేయడం జరిగింది. ఈ దైవవాణి ని పూర్తి చేసిన అల్లాహ్ తాలా యొక్క శుభవార్త **వ అష్రఖతిల్ అర్జు బినూరు రబ్బిహా** పూర్తి గావించబడింది.

ఒక అహ్మదీయేతర మౌల్వీ ఇలా తెలిపాడు. " మేము మలేషియా వెళ్ళాము అక్కడ కూడ ఖాదియానీయులున్నారు, ఇండోనేషియా వెళ్ళాము అక్కడ కూడ ఖాదియానీయులున్నారు, ప్రపంచపు చివరి కోణంలో, దక్షిణంలో, కేప్ టౌన్ సౌత్ ఆఫ్రికాలోని చివరి నగరమంలో ఖాదియానీయులు. మా తండ్రి గారు వెళ్లి వచ్చారు, మా సోదరుడు వెళ్ళి వచ్చాడు, ఉత్తర దిశపు చివరి కోణమైన నార్వేలో కూడ ఖాదియానీయులు, తూర్పు చివరి కోణమైన యల్యా, ఫజీ దీవులలో కూడ ఖాదియానీయులు, ప్రపంచపు పశ్చిమ కోణమైన ఘాన అక్కడ కూడ ఖాదియానీయులు ఉన్నారు. " **(సేకరణ అల్ ఫజల్ ఆన్‌లైన్ " మై తేరి తబ్లీఘ్‌కో జమీన్‌కే కినారోం తక్ పహూంచావుంగా)**

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ సందేశం ప్రపంచపు అంచుల వరకు చేరవేయడంలో ఎక్కువ క్రీయశీలక పాత్రను పోషించు బాధ్యతను స్వయముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు నేడు వహిస్తున్నారు. ఈ క్రమంలోనే హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగాలు, ఉపన్యాసాలు, జల్సా సాలాన కార్యక్రమాలు, వర్చువల్ సమావేశాలు, వివిధ దేశాల పర్యటనలు, ప్రెస్ కాన్ఫేరెన్స్, ప్రపంచ దేశాల పార్లమెంట్ భవనాలలో ప్రసంగాలు ఈ జమాఅత్ అభివృద్ధిలో క్రీయశీలక పాత్రను పోషిస్తున్నాయి. అంతేగాకా ప్రపంచంలో 11 జామిఅల నుండి బయలుదేరుతున్న ముబల్లిఘ్‌లు మరియు జీవిత సమర్పితులు మరియు వఖ్ఫీనే నౌలు ఈ బాధ్యతలో హుజూర్ గారికి సహాయ సహకారాలను అందించు భాగ్యమును పొందుతున్నారు.

**మానవ సేవా కార్యక్రమాలు:**

మానవ సేవా కార్యక్రమాలలో కూడ జమాఅత్‌కు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఒక ప్రత్యేకత చేకూరుతున్న విషయం ఎవరికి తెలియనిది కాదు. నుస్రత్ జహాం స్కీం క్రింద 12 దేశాలలో 37 ఆసుపత్రీలను మరియు క్లీనిక్‌లను ప్రారంభించగా, వాటిలో 50 మందికి పైగా డాక్టర్లు మానవ సేవా కార్యక్రమాలను అందిస్తున్నారు. 5వ ఖలీఫా గారి కాలంలో 300లకు పైబడిన నూతన స్కూల్స్‌ను ప్రారంభించడం జరిగింది. ఇప్పుడే అదే స్కీంను అనుసరించి పేద దేశాలలో 680 పాఠశాలలలో విద్య జ్యోతులను వెలిగించనున్నారు. హ్యూమానిటి ఫస్ట్ సంస్థ 60 దేశాలలో రిజిస్టర్డ్ అయ్యి మానవ సేవా కార్యక్రమాలను అంతర్జాతీయ స్థాయిలో అసాధారణమైన సేవా కార్యక్రమాలను నిర్వహించు భాగ్యమును పొందుతుంది.

**యన్‌సురుక రిజాలున్ నూహీ ఇలైహిం మినస్సమాయి.**

**కలలు, దైవ స్వప్నాల ద్వారా అహ్మదియ్యత్ స్వీకరించు దృశ్యాలు:**

గౌరవనీయ శ్రోతలారా! దేవుని అనుగ్రహించడం మరియు అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి చెందడంలో ఒక భాగం ప్రచార కార్యక్రమాలు మరియు దేవుని సహాయ సహకారాలు కాగా, అక్కడే అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు అల్లాహ్ తాలా కలల ద్వారా, దైవ స్వప్నాల ద్వారా ప్రజలకు మార్గదర్శకం చేస్తుండడం రెండవ భాగంగా చెప్పుకోవచ్చును. వందలాది ఇలాంటి ఘటనలను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ జుమా ప్రసంగాలలో మరియు ఉపన్యాసాలలో ప్రస్తావిస్తున్నారు. వాటిలో నుండి ఒక ఘటనను మీ ముందు ప్రస్తావించుతాను. హుజూర్ అన్వర్ తమ జుమా ప్రసంగం 22 మే 2022లో ఈ విధముగా ఒక ఘటనను తెలిపారు.

గనీబసావూ ఆఫ్రీకా ఖండానికి చెందిన సుదూర దేశం. అక్కడ అబ్దుల్లాహ్ అనే ఒక క్రైస్తవ మిత్రుడు ఉండేవాడు. అతడే స్వయముగా ఇలా తెలుతున్నాడు. కొన్ని రోజుల క్రితం అతడు ఒక కలను చూశాడు. ఒక వ్యక్తికి తెల్లని గడ్డం ఉన్నది. తలపాగను ధరించి ఉన్నాడు. ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నాడు. పూర్తి నిశబ్దంతో ప్రజలు ఆ ప్రసంగాన్ని వింటున్నారు. మరల ఇలా తెలిపాడు. ఆ వ్యక్తి ప్రసంగించే విధానం చాలా సాధారణముగా మరియు మన ప్రజల కంటే పూర్తి భిన్నముగా ఉన్నది. అతనికి మెలుకువ వచ్చి కన్నులు తెరిచి చూడగా అతనికి ఏమి అర్థం కాలేదు. ఆ తరువాత అతడు మర్చిపోయాడు. కొన్ని రోజుల తరువాత మరల అతనికి రెండవ సారి మొదటి కలను పోలినట్లుగా మరొక కల వచ్చింది. ఫలితముగా వారి ముఖము గుర్తుండిపోయింది. మరల మూడవసారి కూడ కల వచ్చింది. కావున అతడు ఆ వ్యక్తి ఎవరో తెలుసుకొనుటకు ప్రయత్నించడం ప్రారంభించాడు. కాని తెలుసుకోలేక పోయాడు. ఒకరోజు అనుకోకుండా సమీప నగరమైన ఫ్రైయిన్‌లో ఉన్నటు వంటి మన మస్జిద్‌కు వచ్చాడు. ఆ రోజు శుక్రవారం. జమాఅత్ సభ్యులు ఎం.టి.ఏ ద్వారా నా జుమా ప్రసంగాన్ని వింటున్నారు. అతడు ఇలా తెలిపాడు. నన్ను చూడగానే అతడు వెంటనే ముఅల్లిమ్ గారిని జుమా ప్రసంగాన్ని ఇస్తున్న ఈ వ్యక్తి ఎవరు? అని అడిగాడు. అందుకు మన ముఅల్లిమ్ గారు వీరు మా ఖలీఫా గారు అని సమాధానం ఇచ్చారు. మొత్తానికి అతడు నిశబ్ధముగా జుమా ప్రసంగాన్ని విన్నతరువాత జమాఅత్ సభ్యులతో కలిసి నమాజ్ చేశాడు. నమాజ్ పూర్తి అయినా తరువాత వెంటనే నిలబడి అందరి ముందు ఈ రోజు నేను ఇస్లాంను స్వీకరిస్తున్నాను అని ప్రకటించాడు. మరల ఇలా తెలిపాడు. నాకు అల్లాహ్ తాలా మూడు సార్లు వీరిని కలలో చూపించాడు. వీరి ప్రభావం నా ఆత్మపై పడింది. నేను చాలా కాలం నుండి వీరిని గూర్చి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. కాని ఈ రోజు అనుకోకుండా మీ మస్జిద్‌కు వచ్చాను. మీ ఖలీఫాను చూశాను. ఈ ముఖమునే నేను కలలో చూస్తుండేవాడిని. ఇలాంటి దృశ్యాన్నే నేను కలలో చూశాను. ప్రజలు నిశబ్ధముగా జుమా ప్రసంగాన్ని వింటున్నారు. కావున నేను ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నాను అని తెలిపాడు.

**ఆస్మా పర్ దావతే హఖ్ కేలియే ఎక్ జోష్ హై!**
**హెూ రహాహై నేక్ తబ్ఒ పర్ ఫరిస్తోంకా ఉతార్!!**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల వ్యతిరేకత ఎక్కడికెక్కడికో చేరుకున్నది. దానికి తోడు అల్లాహ్ తాలా కూడ తన సహాయ సహకారపు దృశ్యాలను కూడ ఏ విధముగా చూపుతున్నాడో చూడండి!. ఒకవేళ ఇది మానవుని పనియే అయినచో , మానవుని ప్రయత్నం వలన ప్రారంభమైనచో, సమాజం అయినచో, జమాఅత్ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించడం జరిగిందో, ఇంకా వ్యతిరేకిస్తూనే ఉన్నారు. వారిని విశ్వసించిన వారి పట్ల ప్రపంచంలో అనేక చోట్ల ప్రతి రోజు అట్టి వ్యతిరేకతతోనే వ్యవహరిస్తున్నారు. అట్టి వ్యతిరేకత వలన ఈ జమాఅత్ ఎప్పుడో అంతం కావలసింది. ఆ అసత్యం బయట పడవల్సింది. కాని ఇది అంతం కాకుండా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రతి రోజు అభివృద్ధి చెందుతూ పోతుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఒక సమావేశంలో ఇలా తెలిపారు. " వ్యతిరేకులు అన్ని రకాలుగా వ్యతిరేకించారు. కాని అల్లాహ్ తాలా అభివృద్ధిని ప్రసాదించాడు. ఇది సత్యనిదర్శనకు సాక్ష్యం. ప్రపంచం పూర్తి శక్తి సామర్థ్యములతో ప్రయత్నించిన కూడ సత్యం వ్యాపిస్తుంది. " మరల ఇలా తెలిపారు. " ఇప్పుడు మనకు వ్యతిరేకముగా మన వ్యతిరేకులు ఏ అవకాశంను వదిలి పెట్టలేదు. కాని చివరికి వారికి అపజయమే కల్గింది. ఇది దేవుని సంకేతము. "

**(మల్ఫూజాత్ సంపుటి 4, పేజి 186, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)**

కావున మొత్తానికి నేను తెల్పినట్లుగా వ్యతిరేకులు ప్రయత్నిస్తూనే ఉంటారు. ప్రయత్నిస్తున్నారు. . కాని నేటికి ఈ వ్యతిరేకత ఉన్నప్పటికి , బలం మొత్తాన్ని ఖర్చు చేసినప్పటికి , పెద్ద పెద్ద ఉలమాలు మనకు వ్యతిరేకముగా అన్ని రకాలుగా వ్యూహాలు రచించినప్పటికి, ప్రభుత్వాలు అహ్మదియ్యత్‌కి వ్యతిరేకముగా అన్ని రకాల ఆటంకాలను సృష్టించినప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి భవిష్యవాణియే పూర్తిగావించ బడుతున్నది. వ్యతిరేకులు అపజయంను పొందుతారు. ఇదే దేవుని సంకేతం. "

**(జుమా ప్రసంగం, 16 అక్టోబర్, 2015)**

**ఇన్ ఖదర్ ముజ్‌పర్ హుయీం తేరి అనాయాత్ వ కరం**
**జిన్‌క ముష్కిల్ హై కే తా రోజే ఖియామత్ హెూ షుమార్.**

వ ఆఖీరుద్దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

**బాలలకు విద్యా బుద్ధులు నేర్పించు మార్గములు.**

**బాల్యం నుండే పిల్లలకు గౌరవ మర్యాదలను నేర్పించవలెను.**

## హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫాతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారి సూచనలు, సలహాలు

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (అహ్మదియ్య జమాఅత్ రెండవ ఖలీఫా గారు) రజియల్లాహ్ తాలా అనుహు ఈ విధముగా ఉపదేశించిరి:

“ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిల్లలకు బాల్యం నుండే సంస్కారం నేర్పించవలెనని ఉపదేశించిరి. అంతేగాకా వారు (స) తమ సన్నిహితులకు, అనుబంధ పిల్లలకు సంస్కారం నేర్పించి ఒక ఉదాహరణగా నిలిచిరి. హదీసులలో ఇలా ప్రస్తావన గలదు: ఇమాం అసన్ (ర) బాల్యములో ఒక రోజు భుజించుచుండగా హుజూర్ (స) ఇలా తెల్పిరి:

**కుల్ బియమీనుక వ కుల్ మిమ్మా యలీక**

(బుఖారి కితాబుల్ ఇత్అమతి బాబ్ వతస్మియతి అలా త్తామి వల్ అకల బిల్ యమీన్)

అనగా కుడి చేతితో భుజించుము, నీ ముందు భాగం నుండి భుజించుము. అప్పుడు హజ్రత్ ఇమాం అసన్ (ర) వయస్సు సుమారు రెండున్నర సంవత్సరములు మాత్రమే. మన దేశంలో ఒకవేళ పిల్లలు మొత్తము అన్నంను ఒకేసారి కలపడం, మూతికి అంటించుకోవడం వంటివి చేస్తుంటారు. అంతేగాకా చుట్టు ప్రక్కల వారి దుస్తువులకు కూడ అన్నం మరకలను అంటిస్తుంటారు. అయినా కూడ తల్లిదండ్రులు వారి చేష్టలు చూస్తూ ఆనందిస్తుంటారు. లేదా అది సహజమేనని భావిస్తుంటారు. వారి ఉద్దేశం పిల్లలకు క్రమ శిక్షణ నేర్పించడం కాదు. ఇతరులకు వారి పిల్లల చేష్టలు చూపించడమై ఉంటుంది. హదీసులో మరొక కథనము ఇలా గలదు. బాల్యంలో హజ్రత్ ఇమాం అసన్ (ర) ధాన ధర్మాలకు చెందిన ఒక కర్జూర పండును నోటిలో వేసుకోగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు వారి నోటిలో వ్రేలు వేసి ఆ కర్జూర పండును బయటకు తీసిరి. (బుఖారి కితాబు జకాత్, బాబ్ మా యజ్‌కురూ ఫి స్సదఖాతి లిన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ కథనములో గల అర్థం ఏమిటనగా, నీవు పని చేసి సంపాదించుకొని జీవనం కొనసాగించుము గాని, ఇతరులకు భారం కాకూడదు.

మొత్తానికి బాల్యంలో నేర్పిన క్రమ శిక్షణయే తరువాత కాలంలో అతడు కోరుకున్న స్థాయికి చేరుకొనుటకు తగిన విధముగా దోహదపడుతుంది. అందువలనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లు తెల్పిరి:

“పిల్లలు స్వచ్ఛమైన స్వభావంతోనే జన్మిస్తారు, కాని వారి తల్లి దండ్రులు వారిని ముసల్మానుగా, హిందువులుగా, క్రైస్తవులుగా, యూదులుగా మారుస్తుంటారు.”

**(బుఖారి కితాబుల్ ఖదర్, బాబ్ వల్లాహ్ ఆలము బిమా కానూ ఆమిలీన్)**

ఈ హదీసు యొక్క అర్థం ఇలా అని కాదు. అనగా పిల్లలు యవ్వనంలోకి అడుగు పెట్టగానే తల్లిదండ్రులు వారిని బలవంతముగా చర్చీకి తీసుకెళ్ళి క్రైస్తవులుగా మార్చరు. ఈ హదీసు భావం ఏమిటనగా పిల్లలు తల్లిదండ్రుల నడవడికను, ప్రవర్తనలను చూసి వారి తల్లిదండ్రుల వలే నడుచుకుంటారు. పిల్లలు ఎక్కువగా ఇతరులను అనుసరిస్తుంటారు. కావున తల్లిదండ్రులు వారికి సరైన క్రమ శిక్షణను నేర్పించనిచో వారు ఇతరులను అనుసరిస్తుంటారు. పిల్లలను స్వాతంత్రముగా వదిలి వేయాలి, వయస్సుకు వచ్చాకా వారే అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తారని కొందరు అంటూ ఉంటారు. కాని నేను తెల్పునది ఏమనగా, పిల్లలు ఇతరుల మాటలు విననిచో వాస్తవానికి వారు పెద్దవారైన తరువాత కేవలం అహ్మదియ్యత్‌ను గూర్చియే విన్నచో వారు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తుంటారు. కాని ఒకవేళ ఇతరుల మాటలు విన్నచో, ఇతర దృశ్యాలు చూసినచో వారు వేటినైతే వింటారో, వేటినైతే చూస్తారో వాటి వైపే ఆసక్తిని పెంచుకొని వాటి కనుగుణముగానే మారుతుంటారు. దేవదూతలు వారి మాటలను వినిపించనిచో దెయ్యాలు వారికి వేదాలు వల్లిస్తాయి. మంచి విషయాలు వారికి నేర్పించనిచో వారు చెడు విషయాలను అలవర్చుకుంటారు, చెడ్డవారిగా మారిపోతుంటారు.


**శిక్షణ నిచ్చు మార్గములు:**

నేను ఇప్పుడు శిక్షణనిచ్చు మార్గములను గూర్చి తెలిపెదను.

(1) పిల్లలు జన్మించగానే ముందుగా వారి చెవిలో కుడి చెవిలో అజాన్, ఎడమ చెవిలో అఖామత్ నివ్వాలి.

(2) పిల్లలను ఎల్లప్పుడూ పరిశుభ్రముగా ఉంచవలెను. మల మూత్రములను వెను వెంటనే కడగాలి. బహుశా కొందరు ఈ పని మహిళలదని అందురు. కాని ఇది సమంజసం కాదు. ఈ ఆలోచన ముందుగా పురుషులలో వచ్చినచో ఆ తరువాత వెనువెంటనే మహిళలో కూడ వచ్చును. పరిశుభ్రముగా లేని పిల్లలకు స్వచ్ఛమైన ఆలోచనలు ఎక్కడి నుండి వచ్చునని పురుషులు మహిళలకు నచ్చజెప్పాలి. కాని ఈ విషయంలో సాధారణముగా శ్రద్ధ వహించక పోవడంను మనము చూస్తునే ఉంటాము. పిల్లలను బాహ్యముగానే పరిశుభ్రముగా ఉండుటకు తగు జాగ్రతలు తీసుకోనప్పుడు, అంతర్గత పరిశుభ్రత వైపు ఎలా దృష్టి మరలును?. పిల్లలు బాహ్యముగా పరిశుభ్రముగా ఉన్నప్పుడే దాని ప్రభావం వారి ఆత్మపై పడుతుంది. ఎందుకనగా మలినాల వలన జనించు చెడుల నుండి రక్షించబడును. మలినాల వలనే పిల్లలలో చెడు తత్వం కలుగుతుందని వైద్య శాస్త్రం చెబుతుంది. పిల్లల శరీర అంగములు పరిశుభ్రముగా లేనిచో దురద వచ్చును, ఆ సమయంలో వారు దురదను రాయడం మొదలు పెట్టినచో వారికి ఒక అనుభూతి కల్గును. ఆ విధముగా వారికి కామ వాంచల కోరికల జ్ఞానం కల్గుతుంది. ఒకవేళ పిల్లలను బాల్యము నుండి శుభ్రముగా ఉంచినచో, వారు పెరుగుతున్న కొద్దీ వారికి ఆయా అంగాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని తెలియపర్చినచో వారు కామ వాంచల ప్రభావం నుండి దూరంగా ఉంటారు. ఈ శిక్షణను కూడ పిల్లలు యవ్వనంలోకి అడుగు పెడుతున్న సమయంలోనే ప్రారంభించాలి.

(3) పిల్లలకు సమయాను కూలంగా ఆహారమును అందించ వలెను. ఈ అలవాటు ద్వారా పిల్లలు వారి కోరికలను అనుచుకోగలరు. ఫలితముగా వారు అనేక పాపముల నుండి రక్షించబడుదురు. దొంగతనం, దోపిడి, ఆక్రమణల వంటి అనేక చెడు అలవాట్లు, కోరికలను అనుచుకోలేక పోవడం వలనే కల్గుతాయి. ఎందుకనగా అలాంటి వారికి తమ ఉద్రేకములను అదుపులో పెట్టుకొను సామర్థ్యం ఉండదు. అందుకు కారణం ఏమిటనగా పిల్లవాడు అరువగానే తల్లి పాలు ఇవ్వడం ప్రారంభిస్తుంది. వాస్తవానికి అలా చేయకూడదు. ఒక నిర్ణయిత సమయంలోనే పాలను పట్టించాలి. అదే విధముగా పెరుగుతున్న పిల్లలకు సమయం ప్రకారం భోజనం చేసే అలవాటును అలవర్చాలి. ఫలితముగా వారిలో ఈ క్రింది లక్షణాలు కల్గుతాయి. (1) సమయ పాలన, ఆత్మ విశ్వాసం. (2) కోరికలను అనుచుకోవడం. (3) ఆరోగ్య వంతముగా ఉండడం. (4) కలసి పని చేయు లక్షణం అలవాటు అవుతుంది. ఎందుకనగా ఇలాంటి పిల్లలలో స్వార్థం, అహంకారము ఉండదు. వారు అందరితో కలసి మెలసి భోజనం చేయుదురు. (5) వృధా ఖర్చులు చేయరు. పదే పదే తినుబండారములు కొనుగోలు చేయు పిల్లలు వాటిలో కొంత భాగాన్ని ఆరగిస్తారు, కొంత భాగాన్ని వృధా చేస్తుంటారు. కాని నిర్ణయిత సమయంలో నిర్ణయిత పరిమితి ప్రకారం వారికి భోజనం అలవాటు చేసినచో వారు దేనిని వృధా చేయరు. ఈ విధముగా పిల్లలలో కొద్ది పాటి సామాగ్రితోనే తమ అవసరాలను తీర్చుకొను అలవాటు, మరియు వాటి ద్వారనే తమ కోరికలను నెరవేర్చుకొను అలవాటు వారిలో కల్గుతుంది. (6) అత్యాశను ఎదురించే స్వభావం వారికి ఉండును. ఉదా॥ రోడ్డుపై నడిచే ఒక బాలునికి కనిపించిన వస్తువును కొనుగోలు చేయాలని ఉంటుంది. ఆ సమయంలో మనము కొని ఇవ్వనిచో వారు తమ కోరికను అణిచివేసుకుందురు. పెద్ద వారైనాక కూడ వారు తమ కోరికలను వదులుకొను అలవాటును

**Love for All Hatred for None**

99493-56387

Prop:Muhammad Saleem

**MASROOR HOTEL**

TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE

Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)

Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)



**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 28 - MAR - 2024 Issue No - 13

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/-) (WEIGHT: 20-50, grms / issue)

అలవర్చుకొందురు.

అదే విధముగా ఇంట్లో ఏదేని తిను పదార్థములు ఉన్నచో, వాటిని పిల్లలు అడిగినప్పుడు భోజన సమయంలో ఇచ్చెదనని బుజ్జగించవలెను. ఫలితముగా వారు తమ మనోవాంచనలను త్రోక్కిపెట్టుకొను అలవాటును అలవర్చుకొందురు.

రైతులు చెరుకు, ముల్లంగి, క్యారెట్, బెల్లం వంటి వాటి విషయంలో పై విధానాన్ని అనుసరించవచ్చును.

(4)పిల్లలకు నిర్ణయిత సమయంలో మల విసర్జణ చేయు అలవాటును అలవర్చాలి. దీని వలన పిల్లలు ఆరోగ్యముగా ఉంటారు. అంతకు మించి వారి శరీర అంగాలు నిర్ణయిత సమయం ప్రకారం పని ప్రారంభిస్తాయి. నిర్ణయిత సమయంలో మల విసర్జన చేయడం వలన అదే సమయానికి ప్రేగులు కూడా అలవాటు పడుతాయి. యూరప్‌లో కొందరు ఇది మల విసర్జన సమయం అని కూడ చెప్పుకుంటారు. ఎందుకనగా నిర్ణయిత సమయానికే వారు అలవాటు పడుదురు. అందుకే పిల్లల విషయంలో ఇది చాలా ముఖ్యము. సమయం ప్రకారం పని చేసే పిల్లలకు నమాజ్ మరియు రోజాలను క్రమం తప్పకుండా పాటించెదరు. శ్రమతో కూడిన పనులను కూడ వారు వాయిదా వేసుకోరు. అంతేగాకా అనవసర ఉత్సాహంను ప్రదర్శించరు. ఎందుకనగా సమయానికతీతంగా పని చేయువారికే అధిక ఉత్సాహం కల్గుతుంది. ప్రత్యేకించి సమయానికతీతముగా భోజనం చేయడం. ఉదా॥ పిల్లలు ఆట, పాటలలో నిమగ్నమై భోజన సమయంను మర్చిపోతుంటారు. అలాంటి సమయంలో తల్లి పిలిచినా కూడ వారు రాకుండా ఆటలు ఆడుతుంటారు. వారు వచ్చిన తరువాత కొద్ది సేపు ఆగుము భోజనమును వేడి చేస్తాను అని తల్లి అంటుంది.. కాని వారికి ఆకలి వేస్తుంటుంది అందుకే పిల్లలు ఏడవడం ప్రారంభిస్తారు. అంతేగాకా అనవసర ఉత్సాహం చూపుతారు. ఎందుకనగా ఆకలిగా ఉన్నప్పుడే భోజనానికి వస్తారు. అందుకే వారు ఆకలిని తట్టుకోలేరు. అందుకే వారు ఏడవడం ప్రారంభిస్తారు.

(5) అదే విధముగా వారికి సరిపడునంత అహారమును మాత్రమే ఇవ్వాలి, అప్పుడే వారికి పొదుపు గూర్చి తెలుస్తుంది. అత్యాశ దూరమవుతుంది.

(6) రకరకాల వంటకాలు వండి పెట్టాలి. మాంసం, కూరగాయలు, పండ్లు మొ॥నవి తినిపించాలి. ఎందుకనగా రకరకాల వంటకాల ద్వారా వివిధ లక్షణాలు జనించుతాయి. అందుకే వివిధ సులక్షణాల కోసం రకరకాల వంటకాలు తప్పనిసరిగా వడ్డించాలి. బాల్యంలో పిల్లలకు మాంసం తక్కువ, కూరగాయలు ఎక్కువగా ఇవ్వాలి. ఎందుకనగా మాంసం ఉద్రేకమును పెంచుతుంది, పిల్లలకు బాల్యంలో ఉద్రేకము తక్కువగానే యుండాలి.

(7) పిల్లలు కొద్దిగా పెరగడంతోనే వారితో ఆడించుతూ, పాడించుతూ పనులు చేయించాలి. ఉదా॥ వంట గిన్నెలు తీసుక రమ్మని చెప్పడం. ఇక్కడి వస్తువును అక్కడ పెట్టు, అక్కడి వస్తువును ఇక్కడికి తీసుకరా అని నేర్పించడం. ఇలాంటి చిన్న చిన్న పనులు చేయించాలి. కొంత సమయం వరకు వారినే ఆడుకోనివ్వాలి.

(8) పిల్లలకు వారిపై వారికి నమ్మకం కలిగేలా చూడాలి. ఉదా॥ ఏదేని వస్తువు ఎదురుగా ఉన్నా కూడా అది ఇప్పుడు కాదు, ఫలాన సమయంలో తీసుకుందువులే అని నచ్చజెప్పాలి. అంతేగాని ఆ వస్తువును దాచకూడదు. అలా చేసినచో పిల్లలకు దొంగతనం అలవాటు అవుతుంది.

(9) పిల్లలను అతిగా గారాభం చేయకూడదు, అతిగా ముద్దులు పెట్టుకోవడం వలన, అతిగా దగ్గరికి తీసుకోవడం వలన వారిలో అనేక చెడులు జనించుతాయి. అతడు ఏ సమావేశానికి వెళ్ళిన అందరు అతనిని పొగడాలని కోరుకుంటాడు. ఫలితముగా అతని లక్షణాలలో బలహీనత ఏర్పడును.

(10) తల్లిదండ్రులు త్యాగ స్ఫూర్తితో ముందుకు నడిపించవలెను. ఒకవేళ పిల్లలు అనారోగ్యమునకు గురి అయినచో వారికి నచ్చని వంటకాలు, వస్తువులను వారికి తినిపించకూడదు, వారికి ఇవ్వకూడదు. అంతేగాకా వారు ఇంట్లోకి తీసుక రాకూడదు. అంతేగాకా మీరు తీనకూడదు కావున మీకోసం మేము కూడ వదిలి వేసామని వారికి నచ్చజెప్పాలి. ఫలితముగా పిల్లలలో కూడ త్యాగ స్ఫూర్తి పెరుగుతుంది.

(11) అనారోగ్య సమయంలో పిల్లల విషయంలో చాలా జాగ్రతలు తీసుకోవాలి. ఎందుకనగా పిరికితనం, స్వార్ధం, కోపగించుకోవడం, ఉద్రేకములను అదుపులో పెట్టుకోక పోవడం వంటివి ఇలాంటి దీర్ఘకాలిక అనారోగ్యముల వలనే అలవాటు పడిపోతాయి. కొందరు ఇతరులను పిలిపించుకొని తమ వద్ద కూర్చొబెట్టుకుందురు. కాని మరి కొందరు వారి వద్ద నుండి ఎవరైన వెళ్ళిన కూడా నీకు కనిపించడం లేదా? గ్రుడ్డివాడవా? అని కోపగించు కొందురు. ఈ అసహనం దీర్ఘ కాలిక వ్యాదుల వలన కల్గుతాయి. అనారోగ్యములో రోగికి విశ్రాంతి చేకూర్చడం జరుగుతుంది. ఫలితముగా అతడు విశ్రాంతి పొందడం తన బాధ్యతగా భావిస్తాడు, అందుకే ఎప్పటికి విశ్రాంతిని కోరుకుంటాడు.

(12) పిల్లలకు భయంకరమైన కథలు వినిపించకూడదు. వాటివలన వారిలో పిరికితనం కల్గుతుంది. అలాంటి పిల్లలు పెద్ద వారైన తరువాత సాహసోపేతమైన కార్యములు చేయలేరు. పిల్లలో పిరికి తనం కల్గినచో వారికి సాహసోపేతమైన కథలు వినిపించాలి. సాహసవంతులతో ఆటలు ఆడిపించాలి.

(13) పిల్లలు తమ ఇష్టము ప్రకారమే మిత్రులను ఎంచుకోకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. ఎవరిలో ఉత్తమ లక్షణాలు గలవో వారినే తమ పిల్లలకు తల్లి దండ్రులు మిత్రులుగా ఎన్నుకోవాలి. ఇందులో తల్లి దండ్రులకు కూడ లాభం చేకూరుతుంది. పరస్పరం సహాయ సహకారములు కూడ కొనసాగును. ఎందుకనగా తల్లిదండ్రులే తమ పిల్లలతో స్వయముగా మీరు ఫలాన వారితో ఆటలు ఆడుకోండి అని సూచించినచో పరోక్షముగా పిల్లల గుణగణాలను కూడ పరీక్షించుతున్నట్లే భావం.

(14) పిల్లలకు వారి వయస్సుకు తగినట్లుగా బాధ్యతలను గుర్తించు విధముగా పనులు అప్పగించవలెను. ఫలితముగా వారిలో బాధ్యత కూడ పెరుగుతుంది. ఒక కథ ప్రాచుర్యము పొందినది. ఒక తండ్రికి ఇరువురు కుమారులుండే వారు. అతడు ఇరువురు కుమారులను తన వద్దకు పిలిపించుకొని ఒక ఆపిల్‌ను ఇస్తూ ఇరువురు పంచుకొని తినండి అని చెప్పెను. వారు ఆపిల్ తీసుకొని వెళ్ళుతుండగా ఎలా పంచుకోవాలో తెలుసునా? అని ప్రశ్నించెను. మాకు తెలియదని కుమారులు సమాధానం ఇచ్చిరి. తండ్రి ఇట్లు సమాధానం ఇచ్చెను: పంచిపెట్టువారు తక్కువ తీసుకొండి, ఇతరులకు ఎక్కువ ఇవ్వండి. ఇది విన్న కుమారుడు అలాగైతే రెండవ వాడినే పంచిపెట్టమని చెప్పుమని తెలుపెను. ఆ కుమారుడిలో మొదటి నుండే చెడు అలవాట్లు గలవని అర్థం అవుచున్నది. దానితో పాటు మనకు తెలియు మరో విషయం ఏమిటనగా ఒకవేళ బాధ్యత తీసుకున్నచో ఇతరులకు తనపై ప్రాధాన్యత ఇవ్వలని వచ్చునని భావించి ఉండవచ్చును. ఇలాంటి అలవాట్లు అలవర్చుకోవడం కోసం ఫుట్‌బాల్ వంటి ఆటలు ఆడడం ముఖ్యము.

కాని ఆటల ద్వారా కూడ ఎలాంటి చెడు అలవాట్లు అలవర్చు కోకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. సాధారణముగా మనకు కనిపించు విషయం ఏమిటనగా, తల్లిదండ్రులు అనవసరముగా తమ పిల్లల పక్షమున నిలుస్తుంటారు. తమ పిల్లలు చెప్పినట్లు ఇతర పిల్లలు వినాలని ఒత్తిడి చేస్తుంటారు. ఇలా చేసినచో పిల్లలు తమ మాటనే నెగ్గించుకోవాలని మొండి వైఖరిని ప్రదర్శిస్తారు.

(15) మీరు మంచి వారు, ఉత్తములు అని పిల్లల మనస్సులో ఆలోచనలు కల్గించాలి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎంత మంచి పద్ధతిని నేర్పించిరనగా, పిల్లలను తిట్టకూడదు, ఎందుకనగా పిల్లలను తిట్టునప్పుడు దేవదూతలు తథాస్తూ! అని అంటారు. ఫలితముగా పిల్లలు అదే విధముగా తయారు అవుతారు.

దీని అర్థం ఏమిటనగా, దేవదూతలు కర్మలకు ప్రతిఫలములు బహిర్గతము చేయుదురు. ఎప్పుడైనా పిల్లలను నీవు చెడ్డవాడివిరా! అని అన్నచో వారు తమ హృదయంలో తమను తాము చెడ్డవారిగానే భావించుకొందురు. అందుకే పిల్లలను తిట్టకూడదు. అంతకు మించి ఉన్నత లక్షణాలను నేర్పించవలెను. ఎల్లప్పుడూ పిల్లలను ప్రోత్సహించవలెను. **(తదుపరి సంచికలో)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz